తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460

ఎడిటర్ : గడ్డం నాగరాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

మంగళవారం

19 మార్చి 2024

సంపుటి : 01

సంచిక : 291

పేజీలు : 8

వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna



## గవర్నర్ తమిళిసై రాజీనామా

- ధృవీకరించిన రాజ్‌భవన్ వర్గాలు
- రాష్ట్రపతికి రాజీనామా లేఖ సమర్పణ
- రానున్న ఎన్నికల్లో తమిళనాడు నుంచి పోటీ

తరంగాలు-హైదరాబాద్,

గవర్నర్ పదవికి తమిళిసై సౌందరరాజన్ రాజీనామా చేశారు. తన రాజీనామా లేఖను రాష్ట్రపతి ద్రౌపది ముర్మకు పంపించారు. పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ పదవికి కూడా రాజీనామా చేశారు. కాగా, లోక్‌సభ ఎన్నికల్లో తమిళనాడు నుంచి తమిళసై పోటీ చేస్తారని తెలుస్తున్నది. చెన్నై సెంట్రల్ లేదా తూత్తుకూడి నుంచి బీజేపీ టికెట్ ఇవ్వనున్నట్లు సమాచారం. 2014 నుంచి 2019, సెప్టెంబర్ వరకు తమిళనాడు బీజేపీ అధ్యక్షురాలిగా తమిళసై పనిచేసిన విషయం తెలిసిందే. అయితే గతకొంత కాలంగా తమిళిసై ప్రత్యక్ష రాజకీయాల్లో వస్తున్నారని ప్రచారం జరుగుతున్నది. 2019 సెప్టెంబర్ 8న తెలంగాణకు గవర్నర్‌గా తమిళిసై నియమితులయ్యారు. దీంతో ఈ పదవిని నిర్వహించిన తొలి మహిళగా నిలిచారు. ఆతర్వాత పుదుచ్చేరి -మిగతా 2 లో



# లాభాల వేటలో నిబంధనలకు పాతర

ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న వైన్స్ యాజమానులు..



వైన్ షాపుల స్పెషల్ స్టిక్కర్ల తో మద్యం విక్రయం...

బెల్టు షాపులకు ఎమ్మార్పీ కంటే క్వాటర్ కు రూ.10 నుంచి 15 ఎక్కువ...

-అదనంగా మరో రూ.20 నుంచి 30 పెంచి అమ్ముతున్న బెల్టు షాపు నిర్వాహకులు....

- ఎమ్మార్పీ కంటే క్వార్టర్ పై రూ.40, బీరు పై 50 అధిక ధరకు విక్రయం

- సామాన్య ప్రజలను పీల్చి పిప్పి చేస్తున్న వైన్స్, బెల్ట్ షాపు ల యాజమాన్యం

-పట్టించుకోని పోలీస్ ,ఎక్సైజ్ అధికారులు...

-ఉన్నతాధికారులైన చోరువ తీసుకొని బెల్ట్ దందాకు అడ్డుకట్ట వేయాలని స్థానికుల వేడుకలు...

తరంగాలు/రాయపర్తి:

రాయపర్తి మండలంలోని వైన్స్ షాప్ యజమానులు ప్రభుత్వ నిబంధనలకు పాతరేసి సిండికేట్ కు తెరలేపి కొత్త దందాను షురూ చేశారు. ఆదాయం పెరగాలంటే బెల్ట్ షాపుల విధానం మేలు అంటూ మారుమూల గ్రామాల్లో సైతం బెల్ట్ షాపులను ప్రోత్సహిస్తున్నారని స్థానికులు వాపోతున్నారు. అయితే బెల్ట్ షాపులకు తరలించే మద్యం సీసాల్లో కల్తీ సరుకు నింపి విక్రయిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. దీంతో యువత మధ్యతరగతి ప్రజలు మద్యానికి బానిసై అనారోగ్యానికి గురవుతున్నారు. కల్తీ మద్యంపై నిఘా లేకపోవడంతో సిండికేట్ వ్యాపారానికి అడ్డు అదుపు లేకుండా పోతుందని మద్యం ప్రియులు -మిగతా 2 లో

# కవితే కీలక సూత్రధారి



- ఆప్‌కు వందకోట్లు చేర్చడంలో కీలకపాత్ర
- కేసులో దేశవ్యాప్తంగా 15మంది అరెస్ట్
- మొత్తం రూ.128.79 కోట్లు సీజ్ చేశాం
- దర్యాప్తు సంస్థ ఇడి సంచలన వివరాలు వెల్లడి

తరంగాలు-న్యూఢిల్లీ,

దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తున్న ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ఎమ్మెల్సీ కవిత కీలక వ్యక్తి అని తేలింది. దర్యాప్తు సంస్థ ఇదే విషయాన్ని ప్రకటించింది. కవిత అరెస్టుపై దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కీలక ప్రకటన విడుదల చేసింది. ఈ కేసులో దేశవ్యాప్తంగా ఇప్పటివరకు 245 ప్రాంతాల్లో సోదాలు నిర్వహించినట్టు పేర్కొంది. ఢిల్లీ, హైదరాబాద్ ,చెన్నై, ముంబైతో పాటు పలు ప్రాంతాలో సోదాలు నిర్వహించామని వెల్లడించింది. ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ఇప్పటివరకు 15 మందిని అరెస్ట్ చేశామని, మొత్తం రూ.128.79 కోట్లు సీజ్ చేశామని వెల్లడించింది. మనీశ్ సిసోడియా, సంజయ్ సింగ్, విజయ్ నాయర్‌తో పాటు పలువురు అరెస్ట్ అయిన -మిగతా 2 లో



## కెసిఆర్ బాటలో రేవంత్ పయనం

-గేట్లు తెరిచిన కాంగ్రెస్

-బిఆర్ఎస్ ఎమ్మెల్యేల చేరికే లక్ష్యం

-పార్లమెంట్‌లో పది స్థానాలు గెలవాలన్న పట్టుదల

తరంగాలు-హైదరాబాద్,

కాంగ్రెస్ గేట్లు తెరిచింది. పార్లమెంట్ ఎన్నికల ముందు వ్యూహాత్మకం గా పార్టీలోకి చేరికలు మొదలయ్యాయి. దానం నాగేందర్, రంజిత్ రెడ్డిలు తొలి అడుగు వేశారు. ఇప్పటికే పసునూరి దయాకర్, కోరేరు కోనప్ప కూడా చేరారు. ప్రధానంగా ఎంపి ఎన్నికల్లో విజయం లక్ష్యంగా కాంగ్రెస్ అడుగులు వేస్తోంది. ఈ క్రమంలో బిఆర్ఎస్ ఎమ్మెల్యేలను -మిగతా 2 లో

# బిఆర్ఎస్‌లో చేరిన ఆర్ఎస్పీ



-కండువా కప్పి ఆహ్వానించిన గులాబీ బాస్

-ఎవరెన్ని విమర్శలు చేసిన తనదారి రహదారి

-మీడియాతో ఆర్ఎస్పీ వెల్లడి

తరంగాలు -హైదరాబాద్,

ఎట్టకేలకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సమక్షంలో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ బీఆర్ఎస్ లో చేరారు. ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్ కు గులాబీ కండువా కప్పిన కెసిఆర్ పార్టీలోకి ఆహ్వానించారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తో పాటు పెద్ద ఎత్తున బీఆర్ఎస్ లో పలువురు నేతలు చేరారు. ఈ మేరకు తెలంగాణ భవన్ నుంచి నేరుగా గజ్వేల్‌లోని కేసీఆర్ ఫామ్‌హౌజ్‌కు భారీ ర్యాలీగా చేరుకున్నారు. గజ్వేల్ -మిగతా 2 లో

## ఎమ్మెల్యే దానంపై అనర్హత వేటు వేయండి

- స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను కోరిన బిఆర్ఎస్



తరంగాలు-హైదరాబాద్,

కాంగ్రెస్ కండువా కప్పుకున్న ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌పై అనర్హత వేటు వేయాలని శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఫిర్యాదు చేశారు. స్పీకర్‌కు ఫిర్యాదు చేసిన ఎమ్మెల్యేల్లో పాడి కౌశిక్ రెడ్డి, కాలేరు వెంకటేశ్, ముఠా గోపాల్, బండారు లక్ష్మారెడ్డితో పాటు పలువురు నాయకులు ఉన్నారు. ఈ సందర్భంగా పాడి కౌశిక్ రెడ్డి -మిగతా 2 లో

## 50వేలకు మించితే ఆధారాలు చూపాల్సిందే

-నగదుతో వెళితే రుజువులు ఉండాల్సిందే

-రాష్ట్ర ఎన్నికల అధికారి వికాస్ రాజ్ సూచన



తరంగాలు-హైదరాబాద్,

ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున రూ.50 వేలకు మించి నగదును వెంట తీసుకెళ్లకూడదని తెలంగాణ సీఈవో వికాస్ రాజ్ రాష్ట్ర ప్రజలకు సూచించారు. ఒకవేళ అంతకుమించి నగదు వాళ్లు తీసుకెళ్తున్నట్లయితే అందుకు సంబంధించిన డాక్యుమెంట్స్, -మిగతా 2 లో

# తెలంగాణ వికాసం కోసం బిజెపికి ఓటేయండి



-తాను మహిళా శక్తిని నమ్ముకున్నాను

-రోజురోజుకు పెరుగుతున్న బిజెపి బలం

-మూడోసారి గెలుపు బిజెపిదే

-కాంగ్రెస్, బిఆర్ఎస్ రెండూ అవినీతి పార్టీలే

-లిక్కర్ కేసుతో ఢిల్లీకి చేరిన అవినీతి డబ్బు

-కవిత కేసుపై జగిత్యాల సభలో ప్రధాని మోడీ ప్రస్తావన -6 లో

# గవర్నర్ తమిళసై రాజీనామా

(మొదటి తరువాయి)

ఇంచార్జ్ లెఫ్టినెంట్ గవర్నర్‌గా కూడా అదనపు బాధ్యతలు చేపట్టారు. తమిళిసై సౌందర రాజన్ 20 ఏళ్లకు పైగా రాజకీయాల్లో చురుకుగా ఉన్నారు. బీజేపీలో ఆమె క్రియాశీలకంగా పనిచేశారు. 2019 పార్లమెంట్ ఎన్నికల్లో దక్షిణ చెన్నై పార్లమెంట్ స్థానం నుంచి ఆమె పోటీ చేసి ఓడిపోయారు. 2011లో వెలచ్చేరి, 2016లో విరుగంపాక్కం అసెంబ్లీ నియోజకవర్గాల్లో పోటీ చేశారు.గవర్నర్ పదవి చేపట్టడానికి ముందు తమిళనాడు బీజేపీ చీఫ్‌గా వ్యవహరించిన ఆమె ఇప్పుడు అదే రాష్ట్రం నుంచి లోక్‌సభ బరిలోకి దిగనున్నారని సమాచారం. ఆమె రాజీనామాను రాజ్‌భవన్ కూడా ధృవీకరించింది. మూడేళ్ల పాటు తెలంగాణకు గవర్నర్‌గా వ్యవహరించిన తమిళిసై రాజీనామా తెలంగాణలో చర్చనీయాంశంగా మారింది. గత సీఎం కేసీఆర్ తో ఢీ అంటే ఢీ అన్న సమయంలో కూడా ఆమె రాజీనామా చేయాలని కూడా ఆమె చెప్పలేదు. తమిళిసై ప్రత్యక్ష రాజకీయాల్లోకి తిరిగి రావాలనుకుంటున్నారు. 2019లో తెలంగాణకు తమిళిసై గవర్నర్‌గా వచ్చారు. తెలంగాణ తొలి మహిళా గవర్నర్ తమిళిసై కావడం విశేషం. మూడేళ్లకు పైగా తెలంగాణలో గవర్నర్ గా విధులు నిర్వర్తించారు. గవర్నర్‌గా ఉండి రాజ్‌భవన్‌లో ప్రజాదర్బార్ నిర్వహించిన ఘనత కూడా తమిళిసైదే. రాజ్‌భవన్ ముందు ఫిర్యాదు బాక్స్ పెట్టిన తొలి గవర్నర్‌గా ప్రసిద్ధి చెందారు. గిరిజన విద్యార్థులకు అండగా నిలిచారు. తమిళనాడు లోక్‌సభ ఎన్నికల్లో ఆమె పోటీ చేయనున్నారని సమాచారం. చెన్నై సౌత్, తిరునల్వేలి, కన్యాకుమారిలో.. ఏదో ఒకచోట పోటీ చేసే యోచనలో ఉన్నారు. నాడార్ సామాజిక వర్గానికి చెందిన తమిళిసై తిరునల్వేలి, కన్యాకుమారి నుంచి పోటీ చేస్తారని కూడా టాక్ నడుస్తోంది. దీనికి కారణం అక్కడ సొంత సామాజికవర్గం ఎక్కువగా ఉండటమే.

# బిఆర్ఎస్‌లో చేరిన ఆర్ఎస్పీ

(మొదటి తరువాయి)

లోని ఎర్రవెల్లి కేసీఆర్ నివాసంలో బీఆర్ఎస్ లో జాయిన్ అయ్యారు. తెలంగాణ భవన్‌కు వెళ్లేముందు ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రవీణ్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ పునర్నిర్మాణంలో భాగస్వామ్యం అయ్యేందుకు బీఆర్ఎస్‌లో చేరుతున్నట్టు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రకటించారు. . తన రాజకీయ భవితవ్యంపై వందలాది మంది అభిమానులు, శ్రేయోభిలాషులతో మేధోమధనం జరిపిన తర్వాత.. ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన వెల్లడించారు. ఏ నిర్ణయం తీసుకున్నా తన వెంటే నడుస్తానని మాట ఇచ్చిన అందరికీ ధన్యవాదాలని తెలిపారు. తెలంగాణ విశాల ప్రయోజనాలు దృష్టిలో ఉంచుకొని, దేశంలో లౌకికత్వం, రాజ్యాంగ రక్షణ, బహుజనుల అభ్యున్నతి కోసం ఇవాళ కేసీఆర్ సమక్షంలో ఆ పార్టీలో చేరానన్నారు. ప్రజల కలలను నిజం చేసే దిశగా పయనిస్తున్నట్లు ప్రవీణ్ కుమార్ వెల్లడించారు. తెలంగాణలో ఎంపీ ఎలక్షన్లు సమీపిస్తున్న వేళ రాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. తెలంగాణకు రెండు పర్యాయాలు ముఖ్యమంత్రి పీఠాన్ని అందించిన కారు జోరుకు గతేడాది జరిగిన ఎన్నికల్లో హస్తం బ్రేకులు వేసింది. అప్పటి నుంచి బీఆర్ఎస్ పరిస్థితి మరింత కష్టతరంగా మారింది. సీనియర్ నేతలు పార్టీ మారడం, పార్టీ మారతారన్న ఊహాగానాల మధ్య నేడు కీలక ఘట్టం నెలకొంది. బీఎస్పీకి రాజీనామాచేసిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కేసీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ లోకి చేరారు. పరిస్థితులకు అనుగుణంగా కొత్త దారిని వెతుక్కోవాల్సి వచ్చిందని ప్రవీణ్ కుమార్ తెలిపారు. లోక్ సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ తరపున నాగర్ కర్నూల్ నుంచి ప్రవీణ్ పోటీ చేయనున్నారు. తెలంగాణలో తన నాయకత్వంలో తీసుకున్న నిర్ణయాల కారణంగా బీఎస్పీ ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతోనే తాను ఈ నిర్ణయం తీసుకున్నానన్నారు. ఎన్ని ఒడిదొడుకులు వచ్చినా ముందుకు సాగాల్సిందేనని ఇదే తాను నమ్మిన ధర్మం అని అన్నారు. తనపై నమ్మకం ఉంచి అవకాశం ఇచ్చిన పార్టీ అధ్యక్షురాలు మాయావతికి ధన్యవాదాలు తెలిపారు. బహుజనుల అభివృద్ధి కృషి చేస్తానని స్పష్టం చేశారు.

# 50వేలకు మించితే ఆధారాలు చూపాల్సిందె

(మొదటి తరువాయి)

ఇతర పత్రాలు వెంట తీసుకెళ్లాలని చెప్పారు. ఫిర్యాదుల కోసం సీ విజిల్ యాప్ ఉంది. నేషనల్ గ్రీవెన్స్ సర్వీస్ పోర్టల్ లో వెబ్ ద్వారా, కాల్ సెంటర్ 1950కి కాల్ చేసి ఫిర్యా చేయవచ్చునని తెలిపారు. జిల్లా స్థాయిలో, రాష్ట్ర స్థాలో కంయిట్రోల్ సెంటర్లు ఏర్పాటు చేశారు. ఎన్నికల సంఘం మినహాయింపులతో ఇంటి నుంచి ఓటు వేయనున్న వారు ఏప్రిల్ 22 వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. ఇంటి వద్ద ఓటింగ్ పక్రియ అభ్యర్థుల నామినేషన్ ఉపసంహరణ తరువాత మూడు, నాలుగు రోజులకు మొదలుపెడతామని తెలంగాణ ఎన్నికల ప్రధానాధికారి వికాస్ రాజ్ తెలిపారు. రాష్ట్ర సీఈవో వికాస్ రాజ్ మీడియా సమావేశం ఏర్పాటు చేసి పలు విషయాలు వెల్లడించారు. అత్యవసర సర్వీసులు అనే విభాగాలకు చెందిన ఉద్యోగులు ఈసీ నిర్ణయించి నట్లుగా పోస్టల్ ఓటింగ్ అవకాశం కల్పించారు. పోస్టల్ బ్యాలెట్ ప్రింటింగ్ రిటర్నింగ్ ఆఫీసర్ (ఆర్వో) వద్ద ఉంటుంది. ఈవీఎం బ్యాలెట్ పేపర్ల ప్రింటింగ్ గతంలో తరహాలోనే చంచల్ గూడలో చేస్తారు. గతేడాది అసెంబ్లీ ఎన్నికల్లో 2.09 లక్షల మంది పోస్టల్, హోమ్ ఓటింగ్ జరిగిందని వికాస్ రాజ్ తెలిపారు. రిటర్నింగ్ ఆఫీసర్, డీవో, పోలీస్ అధికారులకు ట్రైనింగ్ ఇచ్చారు. ఈఆర్వో, ఏఈఆర్వో, ఈవీఎం మోడల్ ఆఫీసర్లకు సాఫ్ట్ వేర్ వాళ్లతో ట్రైనింగ్ ఇప్పించామని తెలిపారు. ఎన్నికలకు అవసరమైన ఈవీఎంలు తమ వద్ద సిద్ధంగా ఉన్నాయని.. 57000 బీయూలు, 44,500 కంట్రోల్ యూనిట్, 48 వేల వీవీ ప్యాట్ మేషీన్ల అవసరం కాగా, తమ వద్ద అన్ని ఉన్నట్లు వికాస్ రాజ్ స్పష్టం చేశారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ కు ఉప ఎన్నిక ఉందని, దానికి కావాల్సిన బీయూలు, వీవీప్యాట్, సీయూలు 500 చొప్పున సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు

# ఎమ్మెల్యే దానంపై అనర్హత వేటు వేయండి

(మొదటి తరువాయి)

మాట్లాడుతూ.. బీఆర్ఎస్ తరపున గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరిన దానం నాగేందర్‌పై చర్యలు తీసుకోవాలని స్పీకర్‌ను కోరామని తెలిపారు. యాక్షన్ తీసుకుంటామని స్పీకర్ చెప్పినట్లు పేర్కొన్నారు. ఒక పార్టీ తరపున గెలిచి మరో పార్టీలో చేరే ఎమ్మెల్యేలను రాళ్లతో కొట్టి చంపాలని మాట్లాడిన రేవంత్ రెడ్డి.. ఇప్పుడు మా పార్టీలో గెలిచిన ఎమ్మెల్యేలను ఎలా తీసుకుంటారు అని ప్రశ్నించారు. నోటికొచ్చినట్లు మాట్లాడటం సరికాదని రేవంత్‌పై కౌశిక్ రెడ్డి మండిపడ్డారు. ఈ మేరకు స్పీకర్‌కు వినతిపత్రం సమర్పించారు.దానం నాగేందర్ ను డిస్ క్వాలి ÷ చేయాలని స్పీకర్ ను కలిసి పిటిషన్ ఇచ్చామన్నారు. స్పీకర్ నిర్ణయం తీసుకుంటా అన్నారని తెలిపారు. దానంను బీడీలు అమ్ముకునే వారని రేవంత్ అన్నారని.. మరి అలాంటి వ్యక్తిని ఎందుకు చేర్చుకున్నారని ప్రశ్నించారు. మూడు నెలల లోపు నిర్ణయం తీసుకోవాలని సుప్రీం కోర్టు తీర్పు ఉందని.. రేవంత్ రెడ్డి మీరు కొట్టారు మేం తీసుకున్నాం.. ఇక మేము కొట్టినప్పుడు మీరు లేవలేరని తెలిపారు. మేము గేట్లు ఎత్తినప్పుడు మీరు భూ స్థాపితం అవుతారని రేవంత్‌ను పాడి కౌశిక్ రెడ్డి హెచ్చరించారు.

# లాభాల వేటలో నిబంధనలకు పాతర

(మొదటి తరువాయి)

వాపోతున్నారు. వైన్స్ షాపులలో వేసిన స్టిక్కర్లుంటే బెల్ట్ షాపుల్లో బహిరంగంగా మద్యం అమ్మినా పోలీసులు, ఎక్సైజ్ అధికారులు పట్టించుకోవడం లేదు. స్టిక్కర్లు లేకుంటే మాత్రం కేసులు పెడుతున్నారు. దీంతో ఆ స్టిక్కర్లే బెల్ట్ షాపు నిర్వాహకులకు మద్యం అమ్మడానికి లైసెన్స్ గా మారిపోయాయన్న ఆరోపణలు ఉన్నాయి.ఎక్సైజ్, పోలీస్ అధికారులను తమ గుప్పెట్లో పెట్టుకుని వైన్ షాప్ యజమానులు ఆడిందే ఆట.. పాడిందే పాటగా వ్యవహరిస్తున్నారని సర్వత్ర ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. రాయపర్తి లో మద్యం వ్యాపారులు మరింత రెచ్చిపోతూ ఎత్తులకు పై ఎత్తులు వేస్తూ వ్యాపారంలో లాభాలు పొందేందుకు తమ వంతు ప్రయత్నాలను ముమ్మరం చేస్తున్నారు.జనాభా ప్రతిపాదికన 3 మద్యం షాపులకు టెండర్లు నిర్వహించగా కొందరు లక్కీడ్రాలో దక్కించుకున్న మద్యం షాపు యజమానులు అక్రమ సంపాదనే ధ్యేయంగా సిండికేట్ కు తెరలేపారు. ప్రభుత్వ నిబంధనలు పక్కనబెట్టి, సిండికేట్గా మారి ప్రశ్నించే వారే లేరనే ధైర్యంతో దర్జాగా ధరలు పెంచి దందా చేస్తున్నారు. ఒక క్వాటర్ బాటిల్ పై రూ.10 నుండి 15 వరకు



అదనంగా వైన్స్ యజమానులు వసూలు చేస్తుండగా.. బెల్ట్ షాపు నిర్వాహకులు బాటిల్ పై మరో 20 నుంచి 30రూపాయల వరకు వసూలు చేస్తూ ఒక క్వార్టర్ పై రూ.40, ఫుల్ బాటిల్ పై రూ.160, బీరు పై రూ.50 వరకు వసూలు చేస్తూ సామాన్య, గ్రామీణ కూలీలు, కార్మికుల జేబులు ఖాళీ చేస్తూ సొమ్ము చేసుకుంటూ సామాన్య ప్రజలను పీల్చి పిప్పి చేస్తున్నారు.

ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు బెల్టు షాపులకు విక్రయిస్తూ కోట్ల రూపాయల ఆదాయం సమకూర్చుకుంటూ ఎక్సైజ్ అధికారుల జేబులను కూడా నింపుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. మద్యం దుకాణాలను దక్కించుకున్న వ్యాపారులు ఎక్కడికక్కడా. సిండికేట్గా మారి ఎమ్మార్పీ ధరకంటే అధికంగా మద్యం విక్రయాలు జరుపుతున్నారు. ఈ విషయమై అడిగితే సరైన సమాధానం చెప్పకుండానే అధికారులకు ముడుపులు చెల్లించుకోవాల్సి వస్తుందని, ఖర్చులు కూడా పెరిగాయని బహాబాటంగా చెబుతున్నారు. విచ్చలవిడిగా వెలిసిన బెల్ట్ షాపులను అరికట్టాల్సిన ఎక్సైజ్ అధికారులే మద్యం దందాకు ఆద్యం పోస్తున్నారని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. బెల్ట్ షాప్ నిర్వహణతో ఇరుగు పొరుగున ఉండే ఎంతోమంది ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్న విషయంపై ఎక్సైజ్ అధికారులకు పలుమార్లు బెల్టుషాపుల మీద స్థానిక ప్రజలతో పాటు ప్రజాప్రతినిధులు పిర్యాదు చేసినా ఎక్సైజ్ శాఖ అధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోవడం వెనక పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.ఇప్పటికైన ఎక్సైజ్ విజిలెన్స్ ఉన్నత అధికారులు ప్రత్యేక దృష్టి సారించి అక్రమ మద్యం వ్యాపారానికి అడ్డుకట్ట వేయాలని పలువురు కోరుతున్నారు.

# కవితే కీలక సూత్రధారి

(మొదటి తరువాయి)

వారిలో ఉన్నారని వివరించింది. ఈ నెల 23 వరకు కవితకు న్యాయస్థానం రిమాండ్ విధించిందని ఈడీ పేర్కొంది. కవిత ఇంట్లో ఈ నెల 15న సోదాలు నిర్వహించామని, ఆ సమయంలో కవిత బంధువులు ఆటంకం కలిగించాని ప్రకటనలో తెలిపింది. ఆప్ లీడర్లతో కలిసి కవిత అక్రమాలకు పాల్పడినట్లు తేలిందని ఈడీ ప్రకటించింది. రూ.100 కోట్ల మొత్తాన్ని ఆప్ నాయకులకు చేర్చడంలో కవిత కీలక పాత్ర పోషించారని వెల్లడించింది. ఢిల్లీ లిక్కర్ పాలసీ రూపకల్పన, అమలులో ఆప్ అగ్రనేతలైన అరవింద్ కేజ్రీవాల్, మనీష్ సిసోడియాలతో కలిసి ఎంఎల్సీ కవిత కుట్ర పన్నినట్టు దర్యాప్తులో వెల్లడైందని వివరించింది. అనుమతుల కోసం ఆప్ నేతలకు ఆమె రూ.100 కోట్లు చేరవేశారు. అవినీతి, కుట్రల ద్వారా చిన్న వ్యాపారుల నుంచి డబ్బుని సేకరించి ఆప్ నేతలకు చేరవేశారని అని ఈడీ వివరించింది. ఈ కేసులో ఇప్పటివరకు 1 ప్రాసిక్యూషన్ ఫిర్యాదు, 5 అనుబంధ ఫిర్యాదులను దాఖలు చేశామని ఈడీ వివరించింది. 24 జనవరి 2023 నుంచి 3 జులై 2023 మధ్యకాలంలో రూ.128.79 కోట్లను తాత్కాలికంగా అటాచ్ చేశామని వెల్లడించింది. ఈ కేసులో తదుపరి విచారణ కొనసాగుతోందని ఈడీ వెల్లడించింది. ఢిల్లీ లిక్కర్ స్కాంలో మార్చి 15న కవిత ఇంట్లో ఈడీ, ఐటీ అధికారులు సోదాలు చేసి, కవితను అదుపులోకి తీసుకున్న విషయం తెలిసిందే. ఈడీ అధికారులు ఏడు రోజుల రిమాండ్ లో ఉన్న కవితను విచారణ చేస్తున్నారు. కవిత



నివాసంలో రైడ్ జరుగుతున్న సమయంలో ఆమె బంధువులు, సన్నిహితులు ఆటకం కలిగించారని ఈడీ అధికారులు అన్నారు. కవిత ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులతో కలిసి లిక్కర్ పాలసీ అమలు, రూపకల్పనలో అవినీతికి పాల్పడ్డారని వివరించారు.

## కవితపై ఇడి ప్రశ్నల వర్షం

### -ములాఖత్‌లో కలిసిన కెటిఆర్,హరీష్

లిక్కర్ స్కాం కేసులో రిమాండ్ లో ఉన్న కవిత తొలిసారిగా ఈడీ విచారణ ఎదుర్కొంది. కవితపై ఈడీ ప్రశ్నల వర్షం కురిపించింది. కవిత వాటిలో కొన్నింటికి సమాధానాలు చెప్పగా.. మరి కొన్ని ప్రశ్నలకు మౌనం వహించింది. ఆమ్ అద్మీ పార్టీకి ఇచ్చిన వంద కోట్లు ఏలా వచ్చాయని, లిక్కంపాలసీ ద్వారా సంపాధించిన రూ.192 కోట్ల గురించి ఆధారాలు చూపించాలని అధికారులు ఆమెను ప్రశ్నించారు. ఇంకా ఎక్కడెక్కడ పెట్టుబడులు పెట్టారని ఈడీ ఆఫీసర్స్ ఆరాతీశారు. విచారణను ఈడీ అధికారులు వీడియో రికార్డ్ చేశారు. విచారణ అనంతరం కేటీఆర్, హరీష్ రావు ములాఖత్ తీసుకొని ఈడీ ఆఫీస్ లో కవితను కలిశారు. వారితోపాటు కవిత లాయర్ మోహిత్ రావు కూడా ఉన్నారు. సుప్రీం కోర్టులో కేసు పెండింగ్ లో ఉండగా ఈడీ కవితను అరెస్ట్ చేయడాన్ని సవాల్ చేస్తూ ఆమె భర్త అనిల్ రేపు సుప్రీం కోర్టులో కంటెప్ట్ పిటిషన్ దాఖలు చేయనున్నారు.

# కెసిఆర్ బాటలో రేవంత్ పయనం

(మొదటి తరువాయి)

చూపిన తోవలేనే నడుస్తున్నారు. గతంలో అంటే 2014లో టిఆర్ఎస్‌కు 63 మంది ఎమ్మెల్యేలే ఉండేవారు. దీంతో ప్రభుత్వ సుస్థిరత కోసం తెలుగుదేశం, కాంగ్రెస్ ఎమ్మెల్యేలను కెసిఆర్ టీఆర్ఎస్‌లో చేర్చుకున్నారు. రాజకీయ పునరేకీకరణ అన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ బలం కూడా 64 కావడం విశేషం. ఈ కారణంగా నాడు కేసీఆర్ చూపిన బాటలో ఇప్పుడు తాము కూడా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను చేర్చుకుంటే తప్పేమిటి అని కాంగ్రెస్ ముఖ్యులు ప్రశ్నిస్తున్నారు. తాజా సమాచారం ప్రకారం జంట నగరాలు, రంగారెడ్డి జిల్లాల నుంచి గెలిచిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలలో అత్యధికులు కాంగ్రెస్ పార్టీతో టచ్‌లోకి వెళ్లారు. చేరికలకు తలుపులు తెరిస్తే గ్రేటర్ హైదరాబాద్‌లో బీఆర్ఎస్‌కు ఒక్క ఎమ్మెల్యే కూడా మిగలకపోవచ్చునని అంటున్నారు. ప్రస్తుతానికి ఇద్దరు మినహా మిగతా వారంతా కాంగ్రెస్‌లో చేరడానికి సుముఖత వ్యక్తంచేస్తున్నారు. తమాషా ఏమిటంటే, గ్రేటర్‌లో గెలిచిన శాసనసభ్యులు అందరూ గతంలో తెలుగుదేశం, కాంగ్రెస్ తరఫున గెలిచి బీఆర్ఎస్‌లో చేరినవారే. తాజా సమాచారం ప్రకారం పదిహేను మందికి పైగా ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరిపోవడానికి సిద్ధంగా ఉన్నారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో గ్రేటర్‌తో పాటు, రంగారెడ్డిలో బిఆర్ఎస అత్యధికంగా సీట్లు గెల్చుకోవడంతో ఆ పార్టీ 39 స్థానాల్లో గెలుపొందింది. మేం గేట్లు తెరిస్తే బిఆర్ఎస్‌లో ఆ ముగ్గురే మిగులుతారని సిఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే ప్రకటించారు. అంటే ఆ ముగ్గురు తప్ప అందరినీ చేర్చుకునే కార్యక్రమం మొదలయ్యిందా అన్నది చూడాలి. లోక్‌సభ ఎన్నికలలోపే ఈ చేరికలు జరిగిపోతే భారత రాష్ట్ర సమితికి కోలుకోలేని దెబ్బ తగలడం ఖాయంగా ఉంది. ఫిరాయింపులకు గతంలో తెర లేపింది కేసీఆరే కనుక ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అదే పనిచేసినా వారిని ప్రశ్నించే నైతికత వారికి లేదు. ఈ పరిస్థితిని అనుకూలంగా మలచుకోవడానికి కాంగ్రెస్ పార్టీ





పావులు కదుపుతోంది. 2014లో అత్తెసరు మెజారిటీతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయవలసి వచ్చినందున ఫిరాయింపులను ప్రోత్సహించినా కేసీఆర్‌ను ప్రజలు సమర్థించారు. 2018లో 88 స్థానాలను గెలుచుకున్నప్పటికీ ఫిరాయింపులను ప్రోత్సహించడాన్ని ప్రజలు ఆక్షేపించారు. ఈ నేపథ్యంలో పార్టీలో చేరడానికి ముందుకొచ్చే శాసనసభ్యులకు తలుపులు తెరవాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయానికి వచ్చింది. ఇప్పుడు తాము ఆ పనిచేయకపోతే ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు భారతీయ జనతా పార్టీలో చేరిపోతారని కాంగ్రెస్ నాయకులు భావిస్తున్నారు. దీంతో చేరికలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినట్టు చెబుతున్నారు. లోక్‌సభ ఎన్నికల్లో కనీసం పది స్థానాలను గెలవడం కాంగ్రెస్ ముందున్న ప్రధాన లక్ష్యంగా ఉంది. ఇన్ని సీట్లు గెలిస్తే తప్ప కాంగ్రెస్ పదిలంగా ఉండదు. ఇందుకోసం రేవంత్ రెడ్డి వ్యూహాన్ని సిద్ధం చేస్తున్నారు. అందుకే పార్లమెంట్ ఎన్నికలు తమ వందరోజుల పాలనకు రెఫరెండంగా ప్రకటించారు. గెలిచినా, గెలవకపోయినా తనదే బాధ్యతని అన్నారు. ఇక భారతీయ జనతా పార్టీ విషయానికి వస్తే, ఆ పార్టీ గత శాసనసభ ఎన్నికల్లో ఎనిమిది స్థానాలను మాత్రమే గెలుచుకున్నప్పటికీ ప్రస్తుతం మంచి ఊపు మీదే ఉంది. దక్షిణ తెలంగాణలో పార్టీ బలహీనంగా ఉన్న విషయాన్ని గమనించిన కమలనాథులు ఆ దిశగా దృష్టి సారించారు. ప్రజల్లో పట్టున్న నాయకులను గుర్తించి ఎంపీ అభ్యర్థులుగా బరిలో దించే ప్రయత్నాల్లో ఉన్నారు. ఖమ్మం నుంచి జలగం వెంకట్రావ్, మహబూబాబాద్ నుంచి సీతారాం నాయక్‌ను పార్టీలో చేర్చుకున్నారు. గత ఎన్నికల్లో నాలుగు సీట్లు గెలుచుకున్న బీజేపీ ఇప్పుడు అంతకంటే ఎక్కువ సీట్లు గెలుచుకోవడం కోసం పావులు కదుపుతోంది. ఐదు, అంతకు మించి సీట్లు గెలుచుకోగలిగితే రాష్ట్రంలో బీజేపీ ప్రధాన ప్రతిపక్షంగా అవతరిస్తుంది. ఈ క్రమంలో బిఆర్ఎస్‌ను బలహీన పరిచే కార్యక్రమంలో వారు కూడా అడుగులు వేస్తున్నారు. కవిత అరెస్ట్‌తో కెసిఆర్, ఆయన కుటుంబం ఆ వైపు దృష్టి సారించింది. ఇప్పుడు పార్టీలో ఏం జరుగుతున్నా పెద్దగా ప్రయత్నాలు చేయడం లేదు. ప్రధాని మోదీ ఇప్పటికే తెలంగాణలో రెండు రోజులు ప్రచారం చేశారు. తెలంగాణలో బలపడితే ఆ తర్వాత ఇతర దక్షిణాది రాష్ట్రాలకు విస్తరించవచ్చునన్నది కమలనాథుల వ్యూహంగా ఉంది. తెలంగాణలో దూకుడు ప్రదర్శిస్తే మెజారిటీ సీట్లు గెలుచుకోవచ్చునని బిజెపి నేతలు లెక్కలు వేసుకుంటున్నారు.ప్రధాని మోదీ గ్లామర్ అదనపు బలం కనుక లక్ష్య సాధన అసాధ్యం కాదని బీజేపీ నాయకులు నమ్ముతున్నారు. ఈ నేపథ్యంలో లోక్‌సభ ఎన్నికల తర్వాత బీజేపీ నుంచి ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కోవడమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమర్థతకు గీటురాయి కానుంది. ఇందులో అసలు సిసలు విషమ పరీక్షను కేసీఆర్ ఎదుర్కోబోతున్నారు.

# తెలంగాణ రాష్ట్రంలో దళితులకు ఒక సంక్షేమ పథకాన్ని ప్రారంభించాలి

**- ఎమ్మార్పీఎస్ దళిత రత్న కొండ్ర ఎల్లయ్య మాదిగ**



**తరంగాలు/ మహబూబాబాద్**

భారత రాజ్యాంగం నిర్మాత భారతరత్న చిన్న రాష్ట్రాల ప్రదాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి జయంతి 14 ఏప్రిల్ రోజున పుట్టినరోజు సందర్భాన్ని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్రంలో దళితుల సంక్షేమ కోసం ఆర్థిక సామాజిక రంగాలలో అభివృద్ధి సాధించడానికి గాను ఒక సంక్షేమ పథకాన్ని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పేరున ప్రారంభించాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు గౌరవ ఎనుముల రేవంత్ రెడ్డి గారికి మనవి. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగంలో ఆర్టికల్ 3ల్లో చిన్న రాష్ట్రాలు ఏర్పాటు గురించి వివరించడం జరిగింది. అందుకు అనుగుణంగా తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటు అయింది. కనుక తెలంగాణ రాష్ట్రంలో అంబేద్కర్ గారి పుట్టినరోజు కానుకగా తెలంగాణ రాష్ట్రంలో దళిత నిరుద్యోగులకు దళిత పేద వర్గాల ప్రజల కోసం దళిత మహిళ ల కోసం దళిత రైతు కోసం సంక్షేమ పథకాన్ని ప్రారంభించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం త్వరలో ప్రవేశపెట్టి రాష్ట్ర బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రంలో గతంలో అమలు చేసిన ఎస్సీ ప్లాన్ నిధులను మంజూరు చేయాలి. దళితుల నివసించే ప్రాంతాలు కాలనీలో మౌలిక వసతులు కల్పన కోసం ఇట్టి నిధులను ఉపయోగించుకునే విధంగా ప్రభుత్వం ప్రణాళిక రూపొందించాలి. ఎమ్మార్పీఎస్ దళిత రత్న కొండ్ర ఎల్లయ్య అన్నారు.

# మహబూబాబాద్ పార్లమెంటు స్వతంత్ర అభ్యర్థిగా డాక్టర్ బోడ అనిల్ కుమార్





**తరంగాలు/ మహబూబాబాద్**

మహబూబాబాద్ పార్లమెంట్ స్వతంత్ర అభ్యర్థిగా డాక్టర్ బోడ అనిల్ కుమార్ పోటీ చేస్తున్నట్లు తెలిపారు. వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో మహబూబాబాద్ పార్లమెంటరీ పరిధిలోని ఏడు సెగ్మెంట్లలో ప్రజలు ఎంపీలుగా గెలిపించిన వారు అసలు పార్లమెంటులో కనీసం స్థానిక సమస్యలపై పోరాటం చేయలేదని అన్నారు. ఒక డాక్టర్ గా, ఒక గిరిజన బిడ్డగా ప్రజల కష్టనష్టాలు తెలిసినవాడిని కనుక స్వతంత్ర అభ్యర్థిగా తనను గెలిపిస్తే రాబోయే రోజుల్లో ప్రజల గొంతుకగా పార్లమెంటులో పోరాడుతానని తెలిపారు. మహబూబాబాద్ పార్లమెంటరీ పరిధిలోని ప్రజలకు భరోసా ఇచ్చారు. నిరుద్యోగ సమస్య పరిష్కరించడానికి ఒక యువకుడిగా పార్లమెంట్లో కొట్లాడేందుకు తనకు అవకాశం ఇవ్వాలని ఆయన కోరారు.

# గ్రంథాలయ చైర్మన్ కు శుభాకాంక్షలు తెలిపిన

**-కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ చోటు..**



**తరంగాలు ప్రతినిధి:వరంగల్:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గ్రంధాలయ సంస్థ చెర్మెన్ గా ఎన్నికైన మహమ్మద్ రియాజ్ ను సహృదయ అనాధ వృద్ధాశ్రమ నిర్వాహకులు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ చోటు మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.వీరితో పాటు ఎం డి వాలి పాషా, తదితరులు ఉన్నారు.

# ఎస్సి కార్పొరేషన్ చైర్మన్ ప్రీతంను కలిసిన ఎంపి ఆస్పిరెంట్ డా.పెరుమాండ్ల రామకృష్ణ



**తరంగాలు ప్రతినిధి/హైదరాబాద్:**



తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ గా నూతనంగా ఎన్నికైన నాగరిగారి ప్రీతం ని వారి నివాసంలో వరంగల్ ఎంపి ఆస్పిరంట్, డాక్టర్ పెరుమండ్ల రామకృష్ణ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి వారికి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన ఎస్సీ కార్పొరేషన్ నాగరి గారి ప్రితం మాట్లాడుతూ ఎస్సీల్లో ఉండబడే ప్రతి ఒక్క కుటుంబాన్ని ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఆదుకొని వారి యొక్క ఆర్థిక అభివృద్ధి చెందడం కోసం తోడ్పడుతానని అన్నారు. కాంగ్రెస్ మాట ఇచ్చిందంటే మాట తప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్కతుర్తి మండల ప్రధాన కార్యదర్శి గొర్రె మహేందర్, అంబాల స్వామి, చల్ల మల్లికార్జున్, ఆరూరి సాంబన్న, నందిపాక భాస్కర్ ,తలకోట్ల రమేష్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# మునిస్సిపల్ కమిషనర్ ను కలిసిన "చిలువేరు అభి గౌడ్"



**తరంగాలు ప్రతినిధి జనగామ:**

నూతనంగా జనగామ మునిస్సిపల్ కమిషనర్ గా పీ. వెంకటేశ్వర్లు బాధ్యతలు స్వీకరించారు. సోమవారం ఎన్ ఎస్ యు ఐ జనగామ జిల్లా అధ్యక్షులు చిలువేరు అభి గౌడ్ ఆధ్వర్యంలో మునిసిపల్ కమిషనర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం శాలువా కప్పి సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా అభి గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న అన్ని పదకాలను ప్రజలకు అందేలాగా చూడాలని తెలిపారు.జనగామ మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు.ఈ కార్యక్రమం లో పాలకుర్తి నియోజకవర్గ నాయకులు రాజేందర్ నాయక్, ఎన్ ఎస్ యు ఐ జనగామ పట్టణ అధ్యక్షులు కార్తిక్,లింగాలఘనపురం మండల అధ్యక్షులు ధీరజ్ గౌడ్,పవన్ తదితరులు పాల్గొన్నారు.

# సాంబయ్య గౌడ్ చిత్రపటానికి మోకు దెబ్బ నాయకుల నివాళి

**-దశ దిన ఖర్మ కార్యక్రమానికి హాజరైన మోకుదెబ్బ రమేష్ గౌడ్...**



**తరంగాలు ప్రతినిధి:నర్సంపేట:**

నర్సంపేట మండలం గురిజాల గ్రామానికి చెందిన మోకుదెబ్బ సభ్యులు మర్ద సతీష్ గౌడ్ తండ్రి సాంబయ్య గౌడ్ ఇటీవల మృతి చెందాడు.సోమవారం దశ దిన కార్యక్రమం వారి స్వగృహం లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ హాజరై మెకు దెబ్బ నాయకుల తో కలిసి సాంబయ్య గౌడ్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు .అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో మోకుదెబ్బ రాష్ట్ర ప్రచార కార్యదర్శి గోడిశాల సదానందం గౌడ్, జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకన్న గౌడ్, రాష్ట్ర నాయకులు మచ్చిక రాజు గౌడ్, మద్దెల సాంబయ్య గౌడ్, జిల్లా కోశాధికారి మర్ద గణేష్ గౌడ్, మండలం అధ్యక్షులు జనగాం మల్లి కార్జున్ గౌడ్, మర్ద రవి గౌడ్,ఖానాపురం మండల ప్రధాన కార్యదర్శి మేరుగు గంగాధర్ గౌడ్, కత్తి మల్లయ్య గౌడ్, మచ్చిక లష్మినారాయణ గౌడ్,రంగు వెంకటేష్ గౌడ్,గోడిశాల అశోక్ గౌడ్, పెరుమాండ్ల ప్రశాంత్ గౌడ్,గోడిశాల సంపత్ గౌడ్, జనగాం నవీన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సెక్రటరీలు సమస్యల పరిష్కారానికి బాధ్యతగా కృషి చేయాల్సిందే

**- ఎంపీఓ వెంకటేశ్వరరావు**







**పినపాక/తరంగాలు**

సెక్రటరీలు తమ పంచాయతీ పరిధిలో గల సమస్యల పట్ల ప్రత్యేక దృష్టి సారించి పరిష్కారానికి బాధ్యతగా కృషి చేయాలని పినపాక ఎంపీఓ వెంకటేశ్వరరావు సూచించారు. సోమవారం పినపాక మండల పరిధిలోని ఏడూళ్ల బయ్యారం, ఎల్చిరెడ్డిపల్లి, మల్లారం, పోట్లపల్లి గ్రామపంచాయతీ లలో ఆయన ప్రకటించారు. పొట్లపల్లి గ్రామంలో మాజీ సర్పంచ్ కళ్యాణి, సెక్రటరీ సావిత్రితో కలిసి అక్కడ గల నీటి సమస్యను పరిశీలించారు. గ్రామంలో గల బోరు పంపులను పరిశీలించి, వినియోగంలోకి వచ్చే విధంగా చూస్తామని తెలియజేశారు. అనంతరం ఏడూళ్ల బయ్యారం గ్రామపంచాయతీలో స్థానిక సెక్రటరీ జైపాల్ రెడ్డితో కలిసి డ్రైనేజీ నీరు రావడంతో ప్రజలు పడుతున్న ఇబ్బందులను తెలుసుకున్నారు. సమీపంలో గల వాటర్ ట్యాంకును పరిశీలించారు. వేసవిలో ఇబ్బంది లేకుండా ప్రతి ఇంటికి తాగునీరు అందించే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. అనంతరం ఎల్చిరెడ్డిపల్లి గ్రామపంచాయతీ పరిధిలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గంగిరెడ్డి వెంకట రెడ్డి తెలిపిన సమస్యలపై ఆ గ్రామంలో పర్యటించి గ్రామంలో గల సమస్యలను తెలుసుకొని తవ పరిధిలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని వారికి తెలియజేశారు. సమ్మర్ యాక్షన్ ప్లాన్ ప్రకారం ప్రతి ఇంటికి తాగునీటికి ఇబ్బంది లేకుండా చూస్తామన్నారు. స్థానిక సెక్రటరీలు కూడా గ్రామాల్లో సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. సమస్యలు ఉంటే దరఖాస్తు రూపంలో తనకు అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీలు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# పరీక్షా కేంద్రాల వద్ద గుంపులుగా ఉండవద్దు

**- 144 సెక్షన్ అమలులో ఉంటుంది**

**- - ఎస్ఐ వెంకటప్పయ్య**



**పినపాక/తరంగాలు**

పినపాక మండల పరిధిలో కొనసాగుతున్న 10వ తరగతి పరీక్షల నేపథ్యంలో అయా పరీక్ష కేంద్రాల వద్ద నేటి నుండి 144 సెక్షన్ అమలులో ఉంటుందని ఏడూళ్ల బయ్యారం ఎస్ఐ వెంకటప్పయ్య తెలిపారు. సోమవారం ఎల్లిరెడ్డిపల్లి పినపాక పరీక్ష కేంద్రాలను , పరీక్ష కేంద్రాల వద్ద బందోబస్తును పరిశీలించారు. ఆంక్షలు అమలులో వున్నందున పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాలలో ఏలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలకు, మైకులు, డిజేలతో ఊరేగింపులు, ప్రచారాలు నిర్వహించరాదన్నారు.పరీక్ష కేంద్రాల వద్ద విద్యార్థులు మినహా ఇతర వ్యక్తుల, తల్లిదండ్రులు గుంపులుగా ఉండటానికి వీలు లేదని తేల్చి చెప్పారు. 144సెక్షన్ అమలు చేస్తున్నందున 100మీటర్ల లోపు ఇతరులు ఎవరూ ఉండరాదని హెచ్చరించారు. నలుగురు కంటే ఎక్కువ మంది గుమికూడరాదని అన్నారు. పరీక్ష సమయంలో ఎవరైనా అనవసర చర్యలకు ఎవరైనా పాల్పడితే కఠిన చర్యలు తీసుకొంటామన్నారు. పరీక్ష కేంద్రాల సమీపంలోని బుక్‌స్టాల్స్, జిరాక్స్ సెంటర్లు ఓపెన్ చేయొద్దని సూచించారు.

# ఆరోగ్య కార్యక్రమాల అమలులో
# అధికారులు అలసత్వం వహించరాదు

-జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి కళావతి భాయ్.



తరంగాలు /మహబూబాబాద్

ఆరోగ్య కార్యక్రమాల అమలులో అధికారులు, సిబ్బంది అలసత్వం వహించరాదని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి కళావతి భాయ్ అన్నారు. జిల్లాలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి కళావతి భాయ్ సోమవారం ఐ.డి.ఓ.సి. లోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో డిప్యూటీ డిఎంహెచ్వోలు , ప్రోగ్రాం ఆఫీసర్స్ తో జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్షించడం జరిగింది. ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ మాట్లాడుతూ, మాతా శిశు సంరక్షణ కార్యక్రమంలో గర్భిణీ స్త్రీల నమోదు 12 వారాల్లో జరగాలని, సాధారణ ప్రసవాలు అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరగాలని, సిజేరియన్ ఆపరేషన్లను తగ్గించాలని, వంద శాతం వ్యాధి నిరోధక టీకాలు ఇప్పించాలని, అసంక్రమిత వ్యాధులైన బిపి షుగర్, క్యాన్సర్ వ్యాధులు నిర్ధారణ 30 సంవత్సరములు పైబడిన వారందరినీ పరీక్షించాలని, కుష్టు నిర్మూలన కార్యక్రమంలో చేపడుతున్న కుష్టు వ్యాధిగ్రస్తుల గుర్తింపు సర్వే కార్యక్రమం విజయవంతం చేయాలని , రెండు వారాలకు పైన దగ్గుతో బాధపడుతున్న వ్యక్తులకు తెమడ పరీక్షలు చేయాలని , టెలి మెడిసిన్ సేవలను వినియోగించుకోవాలని, రానున్న వేసవి కాలంలో ఓ ఆర్ ఎస్ కార్నర్లను ఏర్పాటు చేయాలని అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను అమలు చేసి, మహబూబాబాద్ జిల్లాను రాష్ట్రంలో ముందంజలో ఉంచాలని, ప్రోగ్రామ్ ఆఫీసర్స్ క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ చేస్తూ, జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను ముందు వరుసలో ఉంచాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం ఎం హెచ్ వో లు, డాక్టర్ అంబరీష, డాక్టర్ మురళీధర్, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ బిందు శ్రీ, డాక్టర్ నాగేశ్వరరావు డాక్టర్ సుధీర్ రెడ్డి, డాక్టర్ విజయ్ కుమార్, డాక్టర్ శ్రవణ్ కుమార్, డిప్యూటీ డెమో ప్రసాద్, మంగమ్మతదితరులు పాల్గొన్నారు.

---

# నంబర్ ప్లేట్ లేకుండా
# తిరుగుతున్న వాహనాల నియంత్రణకు ప్రత్యేక డ్రైవ్

-నగరంలోని పలు ప్రాంతాలలో వాహనాలు తనిఖీ చేస్తున్న ట్రాఫిక్ పోలీసులు
-నెంబరు ప్లేట్ లేకుండా తిరుగుతున్న 50 వాహనాలకు జరిమానా
-నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం
-ట్రాఫిక్ సిఐ మోహన్ బాబు



తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :

లైసెన్స్, నంబర్ ప్లేట్ లేకుండా వాహనం నడిపితే చట్టపరమైన చర్యలు తప్పవని ట్రాఫిక్ సిఐ మోహన్ బాబు తెలిపారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు నేరాల నియంత్రణతో పాటు రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు బాధితులను వెంటనే గుర్తించడం, లైసెన్సు లేకుండా వాహనాలను రోడ్లపై తిరగకుండా చేసేందుకు ఖమ్మం ట్రాఫిక్ పోలీసులు గురువారం నుంచి ప్రత్యేక డ్రైవ్‌కు శ్రీకారం చుట్టారు. నగర పరిధిలో లైసెన్సు, నంబర్ ప్లేట్, నంబర్ సక్రమంగా లేని, నంబర్ ట్యాంపర్డ్ కలిగిన, నంబర్ తుడిపివేసిన వాహనాలను గుర్తించేందుకు ట్రాఫిక్ పోలీసులు వాహనాల తనిఖీలు చేపట్టారు. నిబంధనలు విరుద్ధంగా నడుపుతున్న 50 వాహనాల గుర్తించి సీజ్ చేసి, జరిమానా విధించారు. వాహన యజమానితోనే నంబర్ సరి చేయించి కౌన్సిలింగ్ ఇచ్చి పంపించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ మోహన్ బాబు మాట్లాడుతూ నగర పరిధిలో ప్రధాన కూడళ్లతో పాటు ప్రధాన రహదారులపై నిరంతరం స్పెషల్ డ్రైవ్ కొనసాగుతుందని తెలిపారు. ప్రస్తుతం ద్విచక్ర వాహనాలను తనిఖీ చేస్తుండగా రెండో ప్రాధాన్యత కింద నాలుగు చక్రాల వాహనాలను తనిఖీ చేయనున్నట్లు తెలిపారు. అదేవిధంగా హెల్మెంట్ లేకుండా వాహనాలు నడపడం, పరిమితికి మించి వాహనంపై వెళ్లడంతో జరిమానాలు విధిస్తున్నామని తెలిపారు. ప్రధానంగా వాహనదారులు జరిమానాల నుంచి తప్పించుకునేందుకు రిజిస్ట్రేషన్ అయి ఉన్నప్పటికీ కొంతమంది వాహనదారులు నంబర్ ప్లేట్‌ను తొలగించడం, మాట్లాడుతూ ఉన్న నంబర్ ప్లేట్‌ను తిప్పివంచడం, నంబర్ తుడిపివేయడం చేస్తున్నారని, దీనిని అసరాగా తీసుకుని కొంత మంది దొంగతనాలకు పాల్పడినప్పుడు నంబర్ లేని వాహనాలను ఉపయోగిస్తున్నారని అన్నారు. దీంతో చోరీలకు పాల్పడిన వారిని గుర్తించడం సవాల్‌గా మారుతోందన్నారు. దీనికి తోడు రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు బాధితులను గుర్తించడం కూడా కష్టంగా మారుతోందన్నారు. నేరాలను నియంత్రించడంతో పాటు రోడ్డు ప్రమాదాలకు గురైన వారిని గుర్తించేందుకు ఇలాంటి ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నారు. మోటార్ వెహికిల్ నిబంధనల ప్రకారం వాహనదారులు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్, వాహనానికి సంబంధించిన పత్రాలతో పాటు నంబర్ ప్లేట్ ఉండాలని, తనిఖీల సమయంలో వాహనాలకు నంబర్ ప్లేట్ లేకుండా రోడ్లపై తిరుగుతున్నప్పుడు పట్టుబడితే ఐపిసి సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అదేవిధంగా వింతశబ్దాలతో తోటి వాహనదారులను భయపెట్టేలా సైలెన్సర్లను అమరుస్తున్న ఆకతాయిలు వెంటనే వాటిని తొలగించాలని లేకుంటే చర్యలు వాహనాలు సీజ్ చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎస్సై రవి, వెంకన్న , సాగర్ ,ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

---

# ప్రభుత్వాలు మారిన
# విశ్వబ్రహ్మణుల బతుకులు మాత్రం మారలేదు

-రాష్ట్ర ప్రభుత్వం విశ్వబ్రాహ్మణులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి..
-మండల స్వర్ణకార సంఘం అధ్యక్షుడు బొగోజు నాగేశ్వరా చారి



తరంగాలు/కేసముద్రం/

ప్రభుత్వాలు మారిన తెలంగాణ రాష్ట్రంలో విశ్వబ్రహ్మణుల బతుకులు మారలేదని కేసముద్రం మండల స్వర్ణకార సంఘం అధ్యక్షుడు బొగోజు నాగేశ్వరా చారి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో పత్రిక ప్రకటన విడుదలచేసి అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర నూతన ప్రభుత్వం విశ్వబ్రహ్మణులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలన్నారు. పుట్టిన పసి బాలుడి బొడ్డు కోసే కత్తి దేశానికి అన్నం పెట్టే రైతన్న మొదట దుక్కి దున్నాలంటే మొదట విశ్వబ్రాహ్మణులు నాగలి తయారు చేస్తేనే రైతు విత్తనం మొదలు పెట్టేది, విశ్వబ్రాహ్మణులు తయారు చేసిన నాగలేనని, అంతటి ప్రాముఖ్యత కలిగిన విశ్వబ్రాహ్మణ కులవృత్తులకు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే విశ్వకర్మ వారసులం విశ్వబ్రహ్మణుల జీవితాలు బాగుపడతాయని ఆశించి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాటం చేసి అమరులైన వారిలో శ్రీకాంతాచారి తో పాటు మరెందరో ఉన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలు తెలంగాణ రాష్ట్రాన్ని పాలించిన విశ్వబ్రహ్మణుల సంక్షేమం కోసం ఏమి చేసింది లేదని ఎద్దేవా చేశారు. చారి పప్పుచారులని గత ప్రభుత్వ పాలకులు విమర్శలు చేశారని వారికి తగిన గుణపాఠం జరిగిందని మండిపడ్డారు. ప్రభుత్వాలు మారితే మా బతుకులు మారుతాయని ఆశించిన తెలంగాణ రాష్ట్రంలో విశ్వబ్రహ్మణులకు మాత్రం నిరాశగా మిగిలిపోయాయి. రాష్ట్రంలో అన్ని కులాలకు ప్రత్యేక కార్పొరేషన్లు ప్రకటించిన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం విశ్వబ్రహ్మణులకు మాత్రం ప్రత్యేక కార్పొరేషన్ కు ప్రకటించకపోవడం చాలా బాధాకరమైన విషయమని ఆవేదన వ్యక్తం చేశారు. ఆనాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆంధ్ర పాలకులు ఉన్నప్పుడు కనీసం విశ్వబ్రహ్మణుల కుల వృత్తికి ఉపయోగపడే పనిముట్లు, మిషన్లు పంపిణీ చేయడం జరిగిందని, ఇప్పటికే మారుమూల గ్రామాలలో విశ్వబ్రహ్మణుల కులవృత్తి పైన ఆధారపడి బ్రతుకుతున్నాయని విశ్వబ్రహ్మణుల కుటుంబాలు తినడానికి తిండి లేక ఎన్నో ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని ,ఇప్పటికైనా విశ్వబ్రహ్మణులకు నూతనంగా ఏర్పాడిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో విశ్వ బ్రహ్మణులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. సీఎం ముఖ్య సలహాదారుడు మా మండల వాసి వేం నరేందర్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ చొరవ చూపి సీఎం రేవంత్ రెడ్డి, ఆయా మంత్రుల దృష్టికి, తీసుకెళ్లాలని ఒక ప్రకటన ద్వారా పేర్కొన్నారు.

---

# పోలింగ్ కేంద్రాల పరిశీలన



పినపాక/తరంగాలు

జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు సోమవారం పినపాక మండల పరిధిలోని పోలింగ్ కేంద్రాలను పినపాక ఎంపీడీవో రామకృష్ణ,తహసీల్దార్ సూర్య నారాయణ పరిశీలించారు. పినపాక మండలం ఏడూళ్ల బయ్యారం గ్రామపంచాయతీ లో గల జడ్పీ ఉన్నత పాఠశాల, పిఎస్ ఏడూళ్ల బయ్యారం పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా పోలింగ్ కేంద్రాల్లో అన్ని మౌలిక వసతులు కల్పించాలని కార్యదర్శులకు ఆదేశాలు జారీ చేశారు. ఎన్నికల విధుల్లో ఏ మాత్రం అలసత్వం వహించినా ఎన్నికల నిబంధనల మేరకు చర్యలు తప్పవని బీఎల్‌వోలకు సూచించారు. ప్రతి కేంద్రంలో విద్యుత్తు సౌకర్యం, వెలుతురు ఉందా? లేదా? నీటి సౌకర్యం, మూత్రశాలలు ఉన్నాయో? లేవో పరిశీలించారు. దివ్యాంగులకు ఇబ్బంది తలెత్తకుండా కేంద్రాల వద్ద ర్యాంపులు ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ బాల కృష్ణ, ఏడూళ్ల బయ్యారం సెక్రటరీ జైపాల్ రెడ్డి, బీఎల్ఓ లు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా
# అందరు సహకరించాలి

-మహబూబాబాద్ రూరల్ సీఐ సర్వయ్య



తరంగాలు/ఇనుగుర్తి/

పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా సజావుగా సాగడానికి ప్రతి ఒక్కరు సహకరించాలని మహబూబాబాద్ రూరల్ సిఐ సర్వయ్య, ఎస్సై వంశీధర్ ప్రజలను కోరారు. ఇనుగుర్తి మండల కేంద్రంలో సోమవారం రాత్రి ప్రజలకు వివిధ పార్టీల నాయకులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా ఎక్కడ కూడా సమస్యలు సృష్టించకూడదని, ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎన్నికల సందర్భంగా రాజకీయ పార్టీల ప్రతినిధులు సంయమనం పాటించాలని, వ్యక్తిగత దూషణలు, ప్రతిష్టకు ఇబ్బంది కలిగే విధంగా విమర్శలు చేయకూడదని చెప్పారు. పోలింగ్ సందర్భంగా ఇలాంటి సమస్యలు లేకుండా అవసరమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది రాజు, రాజేందర్ పాల్గొన్నారు.

# కేసముద్రం మండలంలో పని చేస్తున్న
# ఏమర్జెన్సీ టెక్నీషియన్ కి ఉత్తమ పురస్కారాలు



తరంగాలు/కేసముద్రం/

మహబూబాబాద్, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడ జిల్లాలో పని చేస్తున్నటువంటి ఈ ఎం టీ లకు రెండు రోజుల అవగాహనా సదస్సు ను కొత్తగూడ లో ఉన్న రైతు వేదిక లో ఈ ఎం ఆర్ ఐ గ్రీన్ హెల్త్ సర్వీస్ ఇన్స్ట్రక్టర్స్ నిర్వహించారు.క్షత గాత్రులు 108 కి కాల్ చేస్తే వారికి ఏవిధంగా ట్రీట్మెంట్ అందించాలి, హార్ట్‌ఏటాక్ వారికి సి పి ఆర్ ఏ విధంగా అందించాలి ప్రాక్టీకల్స్ ద్వారా వివరంగా చెప్పడం జరిగింది. బెస్ట్ ఈ ఎం టి గా ఎన్నికైన ఈ ఎం టి అజ్మీర వీరన్న కి ఉత్తమ సేవలు చేసినందుకు గాను సర్టిఫికెట్ ప్రధానం చేసారు. ఈ కార్యక్రమం లో ప్రాజెక్ట్ మేనేజర్ భూమా నాగేందర్, ఈ ఎం ఈ మహేష్ మరియు వివిధ జిల్లాల ఈ ఎం టి లు పాల్గొన్నారు.

# ఓటు హక్కు వినియోగించుకోవడం
# ప్రతి ఒక్కరి బాధ్యత

-వైరా ఎస్సై వంశీకృష్ణ



తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం జిల్లా వైరా

రాబోతున్న సార్వత్రిక ఎన్నికల్లో అందరూ తమ వంతుగా ఓటు హక్కును వినియోగించుకోవాలని వైరా ఎస్సై ఏ. వంశీకృష్ణ భాగ్యరాజు ప్రజలకు సూచించారు. పార్లమెంటు ఎలక్షన్లు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు శాంతి భద్రతల పరిరక్షణకు వైరా మండలం సిరిపురం గ్రామంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సి ఐ ఎస్ ఎఫ్ జవాన్లతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. అనంతరం ఎస్సై వంశీకృష్ణ మాట్లాడుతూ ప్రజలు తమ వంతు బాధ్యతగా ఓటు హక్కును వినియోగించుకోవాలని ఓటు హక్కు కోల్పోతే మనము మన దేశాన్ని కోల్పోయినట్టుగా భావించి ఆయన ప్రజలకు సూచనలు సలహాలు ఇచ్చారు. ప్రజలు ఎవ్వరూ కూడా గొడవలకు చోటే వద్దని మీ ఓటు హక్కును ప్రశాంతంగా వినియోగించుకోవాలని సూచించారు.

# సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో విస్తృత తనిఖీలు

## -వల్లభి చెక్ పోస్ట్ ను సందర్శించిన పోలీస్ కమిషనర్ సునీల్ దత్



తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు తావు లేకుండా సరిహద్దులో పటిష్టమైన చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసినట్లు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. సోమవారం ముదిగొండ మండలం వల్లభి చెక్ పోస్ట్ ను పోలీస్ కమిషనర్ సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ జిల్లాలో మోహరించిన కేంద్ర పోలీసు బలగాలతో పాటు స్థానిక పోలీసులు తనిఖీలు ముమ్మరం చేసినట్లు ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలోకి ప్రవేశించే మార్గాల్లో చెక్ పోస్టులను ఏర్పాటు చేశామని, జిల్లాల నుంచి వచ్చే ప్రతి వాహనాన్ని, నగరం నుంచి వెళ్తున్న వాహనాలను తనిఖీ చేస్తున్నారని తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా సరైన ఆధారాలు చూపించకుండా తరలించే నగదు,నగలు, ఇతరత్రా సొత్తును సీజ్ చేసి, సంబంధిత అధికారులకు అప్పగిస్తారని తెలిపారు. ఎన్నికల నిబంధనల మేరకు రూ. 50 వేలకు మించి నగదు తీసుకువెళ్లరాదని, పెద్ద మొత్తంలో నగదు, ఆభరణాలు ఉంటే తప్పనిసరిగా వెంట సంబంధిత పత్రాలు ఉండాలని సూచించారు. జిల్లాలో 12 ఎఫ్ఎస్టి, 15 ఎస్ఎస్టి, 2 ఇంటిగ్రేటెడ్ ఇంటర్ స్టేట్ బోర్డర్ చెక్ పోస్టులు, 10 ఇంటర్ స్టేట్ చెక్ పోస్టులు, 8 ఇంటర్ డిస్ట్రిక్ట్ చెక్ పోస్టులు ఏర్పాటు చేశామని, 24 7 గట్టి నిఘా ఉంచామని తెలిపారు. తనిఖీలు చేస్తున్న పోలీసులకు ప్రజలు సహకరించాలని సూచించారు.

# ఖమ్మం కాంగ్రెస్ ఎంపీ సీట్ మొహమ్మద్ జావీద్ కి ఇవ్వాలి

## -ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ కి వినతిపత్రం



తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం

సోమవారం నాడు స్థానిక ఖమ్మం జిల్లా సంజీవరెడ్డి భవనం ఖమ్మం జిల్లా కాంగ్రెస్ ఆఫీసు నందు కాంగ్రెస్ ఖమ్మం జిల్లా నాయకులు పువ్వాళ్ళ దుర్గ ప్రసాద్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఖమ్మం లోక్ సభ స్థానాన్ని (పార్లమెంట్) కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, గత 30 సంవత్సరాలుగా టి పి సి సి, ఏఐసీసీ, అదేశాలానుసారంగా క్రమశిక్షణ తో నడుచుకుంటూ పార్టీ కి సేవలందిస్తున్న మొహమ్మద్ జావీద్ గారికి కేటాయించాలినీ,రాజకీయ చరిత్రలో ఖమ్మం అసెంబ్లీ స్థానాన్ని అత్యధిక సార్లు ముస్లిం మైనారిటీలకు కేటాయించిన ఘనత కాంగ్రెస్ పార్టీ కే చెందింది.1999 నుండి నేటి వరకు ఎంపీ గా, ఎమ్మెల్యే గా, ఎమ్మెల్సీ గా ముస్లిం ల ప్రాతినిధ్యం లేక పోవడం శోచనీయం అన్నారు.మొహమ్మద్ జావేద్ ఎమ్మెల్యే అభ్యర్థి గా పేరుగాంచి తన సామాజిక వర్గం పెద్దలు యువతో పాటు , ఎస్ సి,ఎస్టీ, బిసి, మైనారిటీ పార్టీ పెద్దల, ప్రజల ఆదరాభిమానాలు చూరగొన్నారు.2024 అసెంబ్లీ ఎన్నికల పరిణామాల నేపథ్యం లో పెద్దలు తుమ్మల పోటీ చేయడం జరిగింది. జావేద్ కూడా టి పి సి సి ఏఐసిసి ఆదేశాలను శిరసా వహించారు మొహమ్మద్ జావేద్ సేవలను గుర్తిస్తూ వారిని ఎంపీ గా ఎమ్మెల్సీ గా , రాష్ట్రానికి , జిల్లా కి మరియు మైనారిటీ సమాజానికి సేవ చేసుకొని గౌరవ హెూదా కల్పిస్తారు అని ఆశించారు.నేటికీ వారికి ఎటువంటి పదవీ కల్పించలేదు, కాంగ్రెస్ పార్టీ క్యాడర్ మొత్తం ఎంతో ఆష గా ఎదురు చూస్తున్నా నేటికి వారికి ఎటువంటి న్యాయం జరగ లేదు .మొన్న ప్రకటించబడిన కార్పోరేషన్ చైర్మన్ ల పదవులలో కూడా ఖమ్మం కు చెందిన ఒక్క ముస్లిం అభ్యర్థికి కూడా చోటు లేకపోవడం శోచనీయం.ప్రస్తుతం రాష్ట్రం లో అధికారం లో ఉన్న కాంగ్రెస్ పార్టీ, కేంద్రం లో కూడా అధికారం లో రావాలని నాయకులు కార్యకర్తలు అందరూ కలిసి కట్టుగా పోరాడుతున్న తరుణం లో ముస్లిం మైనారిటీ అయినటువంటి మొహమ్మద్ జావేద్ గారికి పదవి రాకపోవడం క్రింది స్థాయి కార్యకర్తలు నాయకులను కూడా నిరాశపరుస్తుంది.వెంటనే జిల్లా పెద్దలు,మంత్రులు, తుమ్మల పొంగులేటి, భట్టి చొరవ చూపి వెంటనే మైనారిటీలకు, పార్టీ కోసం కష్ట పడిన క్యాడర్ ను గుర్తించి సముచిత స్థానం కల్పిస్తూ న్యాయం చేయాలని కోరుతున్నాం.తదనంతరం ఖమ్మం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ కి ఖమ్మం పార్లమెంట్ సీట్ ని మొహమ్మద్ జావీద్ కి ఇవ్వాలని కాంగ్రెస్ కార్యకర్తల సంతకాలు తో కూడిన వినతి పత్రాన్ని సంజీవరెడ్డి భవన్ లో 200 మంది కార్యకర్తలతో ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు, రబ్బాన, గౌస్, శంకర్ నాయక్, మహమూద్, కందుల శ్రీనివాస్, నీలవేణి, సుగుణ, ముజాహిద్, ముక్రమ్, జానీ, పుల్లగుర పరమేష్, పాషా, నరసింహారావు, రాంబాబు, వసీమ్, ఫరీద్ ఖాద్రి, జానీ పాషా, అబ్దుల్ అహద్, ఖైసర్, ఫరూక్, జాకిర్, నసీర్, అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ ఇంజిన్‌తోనే వికసిత ఆంధ్రప్రదేశ్ సాధ్యం

## -బీజేపీ ముఖ్య అధికార ప్రతినిధి లంకా దినకర్

తరంగాలు-అమరావతి,

వికసిత ఆంధ్రప్రదేశ్ కావాలంటే ఏపీలో డబుల్ ఇంజన్ సర్కార్ రావాలని బీజేపీ ముఖ్య అధికార ప్రతినిధి లంకా దినకర్ తెలిపారు. సోమవారం నాడు బీజేపీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ... పది లక్షల మంది ప్రజల స్వచ్ఛంద సహకారంతో నిన్న (ఆదివారం) బొప్పూడి వద్ద జరిగిన 'ప్రజాగర్జన'తో సీఎం జగన్ రెడ్డి తట్ట బుట్ట సర్దుకునే పనిలో నిమగ్నమయ్యారని ఎద్దేవా చేశారు. జగన్ నాలుగు 'సిద్ధం' సభల్లో అధికార, ప్రజాధన దుర్వినియోగం చేశారని మండిపడ్డారు. ఎన్డీఏ మొదటి 'ప్రజాగర్జన' సభకు ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చారని తెలిపారు. ప్రధాని మోదీ, టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు , జనసేన చీఫ్ పవన్ కళ్యాణ్ ఒకే వేదిక మీద కనపడగానే 2014లో కంటే .. 2024లో భారీ మెజార్టీతో ఎన్డీఏ గెలుస్తుందని జగన్ రెడ్డి, అతని అనుచరులు భయపడిపోతున్నారని చెప్పారు. రాష్ట్రంలో దుష్ట శిక్షణ, శిష్ట రక్షణ కోసం త్రిమూర్తులు ఏకం కావాలని రాష్ట్రంలో ప్రజలు కోరుకుంటు న్నారని చెప్పారు. ప్రస్తుతం రాష్ట్రంలో ప్రజలను అవినీతి, అరాచక పాలన నుంచి రక్షించుకొని సమ్మిళిత అభివృద్ధి దిశగా ఎన్డీఏ పాలనలో అడుగులు పడాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారన్నారు. మోదీ సంకల్పించిన వికసిత భారత్‌లో భాగంగా వికసిత ఆంధ్రప్రదేశ్ కావాలంటే



డబుల్ ఇంజన్ సర్కార్ అవసరమని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుత జగన్ ట్రబుల్ ఇంజన్ సర్కార్ పోయి.. దేశంలో అభివృద్ధి, సంక్షేమానికి చిరునామా అయిన డబుల్ ఇంజన్ సర్కార్ అనివార్యమని అన్నారు. రాష్ట్రానికి ఇప్పుడున్న అవినీతి, అరాచక, విధ్వంసక పాలన ప్రమాదం నుంచి కాపాడుకోడానికి మూడు పార్టీలు పనిచేస్తున్నాయని అన్నారు. 2018లో జరిగిన పొరపాటు ఒక్క ఛాన్స్ అంటే ఒక్క చుక్క విషమని ప్రజలు గమనించలేక పోయారన్నారు. ఇప్పుడు రాష్ట్రానికి అమృతం లాంటి ఎన్డీఏ పాలన అవసరమని చెప్పారు. 2019లో మద్య నిషేధం , రైతు ధరల స్థిరీకరణ నిధి, యువతకు పరిశ్రమల ద్వారా ఉపాధి అన్న జగన్ ఇప్పుడు ఏమి సమాధానం చెబుతారని ప్రశ్నించారు. జగన్ పాలనలో మద్యం మాఫియాతో, ల్యాండ్, సాండ్, మైన్ మాఫియా పెట్రేగి పోయిందని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో వనరుల దోపిడీ తప్ప ప్రజలకు ఆరోగ్య వంతమైన వసతులు ఏమీ కల్పించారో చెప్పలేక వ్యక్తిగత విమర్శలకు వైసీపీ బరితెగిస్తోందని లంకా దినకర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఫీల్డ్ అసిస్టెంట్ ల సమస్యలు పరిష్కరించాలని ఎంపీడీఓ కి వినతి పత్రం



తరంగాలు /నరసింహుల పేట


ఫీల్డ్ అసిస్టెంట్ ల సమస్యలు పరిష్కరించాలనిఅధ్యక్షుడు రాములు అన్నారు.సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శ్రీనుకు వినతిపత్రం అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ క్షేత్ర సహాయకులతో ఉపాధి హామీ అన్ని పనులను చేయిస్తూ సంతకాలను మాత్రం మా అవసరం లేకుండా పంచాయతీ కార్యదర్శులతో పెట్టించడం దారుణమని,సామాజిక తనిఖీల్లో మమ్ములనే బాధ్యులుగా చేస్తూ జరిమానాలు విధిస్తున్నారని మా విధులు,బాధ్యతలు తెలపాలని తమ యొక్క హక్కులను కాపాడాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో మాణిక్యం, వీరన్న,వెంకన్న, లింగ్య తదితరులు ఉన్నారు.

# నల్లగొండలో కరోనా కలకలం



తరంగాలు-నల్లగొండ, : జిల్లాలో మరోమారు కరోనా కలకలం రేపింది. ఇప్పటి వరకు 14 కరోనా పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. గాంధీ ఆసుపత్రిలో వీరికి చికిత్స కొనసాగుతోంది. కాగా.. మరో ఏడుగురి రిపోర్టులు పెండింగ్‌లో ఉన్నాయి. నెగటివ్ వచ్చిన వారిని అధికారులు క్వారెంటైన్‌కు తరలిస్తున్నారు. జిల్లాలో 52 మందికి జియో ట్యాగింగ్ ఇచ్చారు. పాజిటివ్ వచ్చిన ఏరియాల్లో ఫెన్సింగ్‌లతో రాకపోకలను అధికారులు నిషేధించారు.

# సింగర్ మంగ్లీకి తప్పిన ప్రమాదం



తరంగాలు-హైదరాబాద్,

ప్రముఖ సింగర్ మంగ్లీకి పెను ప్రమాదం తప్పింది. ఆమె ప్రయాణిస్తున్న కారును ఓ డీసీఎం వ్యాన్ ఢీకొనగా ముగ్గురికి స్వల్ప గాయాలయ్యాయి. ఈ ఘటనలో ఆమె సురక్షితంగా బయటపడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రంగారెడ్డి (ఖీజీనిణజీస!టటా) జిల్లా నందిగామ మండలం కన్హా శాంతి వనంలో ప్రపంచ ఆధ్యాత్మిక మహోత్సవానికి మంగ్లీ శనివారం హాజరై అర్ధరాత్రి తర్వాత మరో ఇద్దరితో కలిసి కారులో ఇంటికి బయలుదేరారు. హైదరాబాద్ - బెంగుళూరు జాతీయ రహదారిపై వస్తుండగా.. తొండుపల్లి వంతెన వద్దకు రాగానే కర్ణాటకకు చెందిన డీసీఎం వ్యాన్ వేగంగా వచ్చి వీరి వాహనాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో మంగ్లీతో పాటు మరో ఇద్దరికి స్వల్ప గాయాలయ్యాయి. కారు వెనుక భాగం స్వల్పంగా దెబ్బతింది. డీసీఎం డ్రైవర్ మద్యం మత్తులో ఉన్నట్లు తెలుస్తోంది.

# నటి అరుంధతి నాయర్‌కు రోడ్డుప్రమాదం

## తీవ్ర గాయాలతో ఆస్పత్రిలో చేరిక

తరంగాలు-తిరువనంతపురం,



మలయాళ హీరోయిన్ అరుంధతి నాయర్ రోడ్డు ప్రమాదానికి గురైంది. తిరువనంతపురంలో స్కూటీపై వెళ్తుండగా ఓ కారు ఢీకొట్టడంతో ఆమెకు తీవ్రగాయాలు అయినట్లు సమాచారం. దీంతో అరుంధతిని వెంటనే చికిత్స కోసం ఆస్పత్రికి తరలించగా వైద్యులు ఆమెను ఐసియులో వెంటిలెటర్ పై చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం ఆమె పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. నా స్నేహితురాలు అరుంధతికి నిన్న ప్రమాదానికి గురైంది. ఆమె పరిస్థితి విషమంగా ఉంది. ప్రస్తుతం వెంటిలేటర్‌పై ప్రాణాలతో పోరాడుతోంది. రోజువారీ ఆసుపత్రి ఖర్చులు భరించే ఆర్థిక స్థోమత ఆమె కుటుంబానికి లేదు. మేము మా వంతు కృషి చేస్తున్నాం. కానీ ఆమె చికిత్సకు అది సరిపోదు. ఆమె కుటుంబానికి సహాయకారిగా ఉండేందుకు మీరూ కూడా సహాయం చేస్తే ఆమెకు మెరుగైన చికిత్స అందించేందుకు సహాయపడుతుంది' అంటూ సీరియల్ నటి గోపిక అనిల్ సోషల్ మీడియా వేదికగా నెటిజన్లను అభ్యర్థిస్తూ..బ్యాంకు, ఫోన్ నంబర్ వివరాలను తెలిపింది కాగా, అరుంధతి నాయర్ మలయాళంలో దాదాపు ఎనిమిది సినిమాల్లో హీరోయిన్ గా నటించింది. పలు వెబ్ సిరీస్ లోనూ ఆమె నటించింది.

# 21లోగా వివరాలు సమర్పించాల్సిందే

## -ఎస్‌బిఐకి మరోమారు సుప్రీం ఆదేశాలు



తరంగాలు-న్యూఢిల్లీ, : ఎన్నికల బాండ్లకు సంబంధించిన యునిక్ సీరియల్ నంబర్లను కేంద్ర ఎన్నికల సంఘానికి ఇవ్వకపోవడంపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తంచేసింది. ఈ నెల 21వ తేదీలోగా తమ వద్ద ఉన్న అన్ని వివరాలను ఇవ్వాలని ఎస్బీఐని ఆదేశించింది. ఏ పార్టీకి ఎవరు ఎంత ఇచ్చారో తెలియజేసే నంబర్లతోపాటు అన్ని వివరాలను ఎన్నికల సంఘానికి ఇచ్చి తీరాలని సర్వోన్నత న్యాయస్థానం పేర్కొంది. అన్ని వివరాలను సమర్పించామని పేర్కొంటూ 21వ తేదీ సాయంత్రం ఐదు గంటలలోగా అఫిడవిట్ దాఖలు చేయాలని ఎస్బీఐని ఆదేశించింది. ఎస్బీఐ ఇచ్చిన వివరాలను వెంటనే తమ వెబ్ సైట్లో అప్ లోడ్ చేయాలని ఎన్నికల సంఘాన్ని ఆదేశించింది.

తరంగాలు Tharangalu Daily News Paper

# తెలంగాణ వికాసం కోసం బిజెపికి ఓటేయండి

తరంగాలు-జగిత్యాల


రానున్న లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్‌ను ఓడించి తెలంగాణ వికాసం కోసం బీజేపీకి ఓటు వేయాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ పిలుపునిచ్చారు. నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని జగిత్యాలలో జరిగిన విజయసంకల్ప సభలో మోదీ మాట్లాడారు. తెలంగాణలో బీజేపీకి రోజురోజుకి ఆదరణ పెరుగుతోందన్నారు. మే13న తెలంగాణ ప్రజలు చరిత్ర సృష్టిస్తారని.. వికాసం కోసం బీజేపీకి ఓటు వేయాలన్నారు. జూన్4న వచ్చే ఫలితాల్లో ఎన్డీయే 400 సీట్లు గెలవాలని ఆకాంక్షించారు. తనకు మద్దతుగా నిలవాలంటే తెలంగాణలో కూడా సీట్లు గెలవాల్సి ఉందని అన్నారు. ప్రజలంతా తనకు మద్దతు కోసం బిజెపిని గెలిపించాలన్నారు. కరీంనగర్ నుంచి బండి సంజయ్‌ను, నిజామాబాద్ నుంచి ధర్మపురి అర్వింద్‌ను, పెద్దపల్లి నుంచి గోమాస శ్రీనివాస్‌లను గెలిపించాలని ప్రధాని పిలుపునిచ్చారు. వారిని ప్రజలకు పరిచయం చేశారు. విపక్షాల ఇండియా కూటమిలో ఐక్యత లేదన్నారు. కూటమిలో పార్టీలన్నీ ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటున్నారన్నారు. ముంబయిలో జరిగిన రాహుల్ గాంధీ న్యాయ జోడో యాత్రను ప్రస్తావిస్తూ.. విపక్షాల అనైక్యత ఆసభలో కనిపించిందని అన్నారు. రాహుల్‌గాంధీ శక్తిపై తమ పోరాటం అన్నారని.. శక్తి ఆశీర్వాదం ఎవరికి ఉందో జూన్ 4న తేలిపోతుందన్నారు. శక్తిని నాశనం చేయాలని విపక్ష కూటమి భావిస్తోందన్నారు. తెలంగాణ కలలను కాంగ్రెస్ నాశనం చేసిందన్నారు. కవిత అరెస్ట్‌పై మోదీ మొదటిసారి స్పందించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో బీఆర్ఎస్ ప్రభుత్వం అవినీతికి పాల్పడిందని, అలాగే ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో కమీషన్లు తీసుకున్నారని ఆరోపించారు. ప్రధాని తన ప్రసంగంలో మహిళలపై ప్రసంశలు కురిపించారు. ఉమెన్ పవర్ చాలా శక్తివంతమైనదన్నారు. మహిళలంతా తమ ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలన్నారు. మహిళా శక్తిని కాంగ్రెస్ ప్రభుత్వం హేళన చేస్తోందని. మహిళలంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి గౌరవం లేదని విమర్శించారు. తెలంగాణను బీఆర్ఎస్ ఏటీఎంలా వాడుకుందని ప్రధాని మోదీ విమర్శించారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అదే పని చేస్తోందన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ అవినీతి ప్రభుత్వాలేనని విమర్శించారు. బీఆర్ఎస్ అవినీతిపై కాంగ్రెస్ విచారణ చేయించడం లేదన్నారు. బీఆర్ఎస్‌ను కాంగ్రెస్ కవర్ చేయాలని చూస్తోందని, తాము మాత్రం అవినీతి పరులను వదిలిపెట్టేది లేదని మోదీ వార్నింగ్ ఇచ్చారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పని తనను తిట్టడమేనని ప్రధాని మోదీ విమర్శించారు. రోజంతా మోదీని తిట్టడానికి వాళ్ల



సమయం కేటాయిస్తున్నారన్నారు. తెలంగాణ అభివృద్ధికి మోదీ గ్యారంటీ ఉందన్నారు. కుటుంబ పార్టీలను ప్రజలు దూరంగా పెట్టాలన్నారు. దేశాన్ని దోచుకోవడమే కుటుంబ పార్టీలు లక్ష్యంగా పెట్టుకున్నాయని ప్రధాని మోదీ ఆరోపించారు. తెలంగాణలో బిజెపికి మద్దతు పెరుగుతోందని కాంగ్రెస్, బిఆర్ఎస్‌కు తగ్గుతుందని ప్రధాని నరేంద్ర మోడీ తెలిపారు. జూన్ 4న పార్లమెంట్ ఎన్నికల ఫలితాలు రాబోతున్నాయని, బిజెపికి 400పైగా సీట్లు రావడం ఖాయమని, బిజెపికి ఓటు వేయాలని తెలుగులో ప్రధాని మోడీ చెప్పారు. తెలంగాణలో బిజెపిని ఎంతగా గెలిపిస్తారో అంతగా తాను బలోపేతం అవుతానని, తెలంగాణలో బిజెపికి అధికారమిస్తే మరింతగా అభివృద్ధి చేస్తానని స్పష్టం చేశారు. పసుపు రైతుల కోసం పసుపు బోర్డు తీసుకొచ్చామని, తెలంగాణలో లక్ష కోట్ల విలువైన ధాన్యం కొన్నామని పేర్కొన్నారు. గత మూడు రోజుల్లో తాను తెలంగాణకు రావడం ఇది రెండోసారి అని, తెలంగాణ కోసం రూ. వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని, తెలంగాణలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఇటీవల శ్రీకారం చుట్టామన్నారు. తెలంగాణ నలుమూలల నుంచి బిజెపికి మద్దతు పెరుగుతోందన్నారు. మాల్కాజ్‌గిరిలో బిజెపి ర్యాలీలో ప్రజలు భారీగా పాల్గొని మద్దతు తెలిపిన విషయాన్ని గుర్తు చేశారు. శక్తి రూపంలో మహిళలు తనని ఆశీర్వదించేందుకు వచ్చారని, ఇది తన భాగ్యమని, శక్తిస్వరూపులైన ప్రతి మాత, సోదరి, కుమార్తెల కోసం పూజారిగా ఉన్నానని, శక్తిస్వరూపులైన మహిళల రక్షణ కోసం తాను ప్రాణాలు అర్పించేందుకు సిద్ధంగా ఉన్నానని మోడీ స్పష్టం చేశారు. తాను భారతమాత పూజారిని అని పేర్కొన్నారు.ఆంగ్లేయులు, రజాకార్లతో పోరాడిన నేల ఇది అని ప్రశంసించారు. కాంగ్రెస్ తెలంగాణ ఆశలను నాశనం చేసిందని, తెలంగాణ ప్రజలను బిఆర్ఎస్ దోచుకొని ద్రోహం చేసిందన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ తెలంగాణను తమ ఎటిఎంలాగా మార్చుకుందని, తెలంగాణ డబ్బు ఇప్పుడు ఢిల్లీ చేరుతోందని దుయ్యబట్టారు. ఒక దోపిడీదారు? మరో దోపిడీదారుపై పోరాటం చేయలేదని ప్రజలకు తెలుసునన్నారు. బిఆర్ఎస్ దోపిడీపై కాంగ్రెస్ మౌనం వహిస్తోందని దుయ్యబట్టారు. కాళేశ్వరం దోపిడీని కాంగ్రెస్ ప్రశ్నించడం మానేసి, బిఆర్ఎస్‌ను కాంగ్రెస్ కాపాడుతోందని మోడీ ధ్వజమెత్తారు. తెలంగాణను దోచుకున్న వారిని తాము విడిచిపెట్టేది లేదు అని, కుటుంబ పార్టీలు దేశాన్ని దోచుకునేందుకు రాజకీయాలు చేస్తున్నాయని మోడీ ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో ఏ దోపిడీని పరిశీలించినా దాని వెనుక కుటుంబ పార్టీలే ఉన్నాయని, 2 జి స్పెక్ట్రమ్ కేసులో డిఎంకె పేరు బయటకు వచ్చిందని, అది కుటుంబ పార్టీ అని, నేషనల్ హెరాల్డ్ కేసులో కాంగ్రెస్ పేరు బయటకు వచ్చిందని, అది కుటుంబ పార్టీ అని, ఇప్పుడు ఆ జాబితాలో కుటుంబ పార్టీ బిఆర్ఎస్ చేరిందని ధ్వజమెత్తారు. కుటుంబ పార్టీ అయిన బిఆర్ఎస్ కాళేశ్వరంలో అవినీతి చేసిందని, ఢిల్లీ మద్యం విషయంలోనూ బిఆర్ఎస్ అవినీతికి పాల్పడిందని ఆయన చురకలంటించారు. పదేళ్ల పాలనలో తెలంగాణ ప్రజల భావోద్వేగాలతో బీఆర్ఎస్ ఆడుకుందని ప్రధాని మోదీ మండిపడ్డారు. తొలుత తెలుగులో ప్రసంగం ప్రారంభించిన మోదీ బీజేపీ శ్రేణులు, కార్యకర్తలు, ప్రజల్లో ఉత్సాహం నింపారు. ఈ సభకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి, సీనియర్ నేతలు బండి సంజయ్, ధర్మపురి అర్వింద్, ఇతర కీలక నేతలు హాజరయ్యారు. రాష్ట్రంలో బీజేపీకి మద్దతు పెరిగిందన్న మోదీ.. మే 13న తెలంగాణ ప్రజలు కొత్త చరిత్ర సృష్టించబోతున్నారని అన్నారు. 'దేశంలో మూడోసారి బీజేపీ ప్రభుత్వం రావడం ఖాయం. భారత్ అభివృద్ధి చెందితేనే తెలంగాణలోనూ అభివృద్ధి జరుగుతుంది. బీఆర్ఎస్ పై ప్రజలకు ఉన్న ఆగ్రహం గత అసెంబ్లీ ఎన్నికల్లో బయటపడింది. తెలంగాణ అభివృద్ధికి రూ.వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం. మాకు అధికారం కంటే ప్రజా సంక్షేమమే ముఖ్యం.' అని మోదీ పేర్కొన్నారు. ఎన్నికల తర్వాత కాంగ్రెస్, బీఆర్ఎస్ పని అయిపోతుందని మోదీ అన్నారు.

# రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్

**-పంటలు ఎండిపోతున్నా పట్టింపు లేదు: జగదీశ్ రెడ్డి**



తరంగాలు-సూర్యాపేట,

బీఆర్ఎస్‌ను అప్రతిష్ఠపాలు చేసేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు నీళ్లు ఇవ్వడం లేదని, కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతుల ఉసురు తగులుతుందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి అన్నారు. సోమవారం సూర్యాపేట నియోజకవర్గ పరిధిలోని పలు గ్రామాల్లో ఎండిపోయిన వరి, మిరప తోటలను రైతులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడూ.. కేసీఆర్ పాలనలో 10 సంవత్సరాల్లో ప్రతి ఎకరాకు నీళ్లు ఇచ్చామన్నారు. కాంగ్రెస్ వచ్చిన కొద్ది నెలల్లోనే రైతులు పంటలు తగలపెట్టుకునే దీన స్థితికి తీసుకొచ్చారని మండిపడ్డారు. ఎండిపోయిన వరి రైతులకు ఎకరాకు రూ.50 వేలు, మిరప రైతులకు రూ.80 వేలు నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేసారు. ఆ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు ఉద్యమిస్తామన్నారు.

# దర్యాప్తు సంస్థల కోర్టు ధిక్కరణ

**-సుప్రీంలో పిటిషన్ వేసిన కవిత లాయర్**



తరంగాలు-న్యూఢిల్లీ

:సర్వోన్నత న్యాయస్థానంలో విచారణ జరుగుతుండగానే తనను అరెస్టు చేశారని, దర్యాప్తు సంస్థ కోర్టుకు ధిక్కరణకు పాల్పడిందని ఎమ్మెల్సీ కవిత సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దర్యాప్తు సంస్థపై తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. గతంలో విచారణ సందర్భంగా సమన్లు జారీచేయబోమని కోర్టుకు చెపి అక్రమంగా తనను అరెస్టు చేశారని అందులో పేర్కొన్నారు. ఈ మేరకు కవిత తరఫు న్యాయవాది మోహిత్ రావు సోమవారం ఉదయం ఆన్‌లైన్‌లో పిటిషన్ వేశారు. కాగా, ఆదివారం ఎమ్మెల్సీ కవితను ఢిల్లీలోని ఈడీ కార్యాలయంలో విచారించారు. విచారణ సందర్భంగా ఈడీ అధికారులు అడిగిన ప్రశ్నలకు ఆమె సమాధానం ఇచ్చినట్టుసమాచారం. విచారణను అధికారులు వీడియో రికార్డు చేసినట్టు తెలిసింది. విచారణ అనంతరం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు, ఆమె భర్త అనిల్, న్యాయవాది మోహిత్‌రావు కవితను కలిశారు. అధికారులు అడిగిన ప్రశ్నలకు తాను సమాధానం చెప్తూనే తనపై మోపిన అభియోగాలన్నీ అభియోగాలుగానే మిగిలిపోతాయని, తాను కడిగిన ముత్యంలా బయటికొస్తానని ఆమె వారితో పేర్కొన్నట్టు సమాచారం. కాగా, సోమవారం ఎమ్మెల్సీ కవిత సమీప బంధువులు, ఆమె వ్యక్తిగత సిబ్బంది కొందరు ఆమెను కలిసే అవకాశం ఉన్నది.

# ఎన్నికల నిబంధనుల అమల్లోకి వచ్చాయి

**-జగన్ బొమ్మలు తొలగించండి**
**-ఇసికి అచ్చన్నాయుడు లేఖ**



తరంగాలు-అమరావతి,

23 వివిధ ప్రభుత్వ శాఖల వెబ్ సైట్లలో ముఖ్యమంత్రి జగన్, మంత్రుల బొమ్మలు తొలగించాలంటూ రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారికి ఏపీ టీడీపీ చీఫ్ అచ్చెన్నాయుడు లేఖ రాశారు. కేంద్ర ఎన్నికల సంఘం మార్చి 16, మధ్యాహ్నం 3 గంటలకు ఎన్నికల షెడ్యూల్ ప్రకటించినప్పటి నుంచి కోడ్ అమల్లోకి వచ్చిందన్నారు. ఎన్నికల నిబంధనల ప్రకారం కోడ్ అమల్లోకి వచ్చిన క్షణం నుంచి ప్రభుత్వ వెబ్ పేజీల్లో రాజకీయ పార్టీలకు చెందిన వారి ఫోటోలు ఉండరాదన్నారు. కానీ, ప్రభుత్వ వెబ్ పేజీల్లో నేటికీ ముఖ్యమంత్రి, మంత్రుల బొమ్మలు దర్శనమిస్తున్నాయన్నారు. ఈ క్రమంలో సీఎం, మంత్రులు, రాజకీయ నాయకుల చిత్రాలు తొలగించాలంటూ వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన సెక్రటీరీలకు, శాఖాధిపతులకు ఆదేశాలు జారీ చేయాలని ఎస్ఈసీకి అచ్చెన్నాయుడు విజ్ఞప్తి చేశారు.

# జగిత్యాల సభలో మోడీ అసత్యాలు జీవన్ రెడ్డి

తరంగాలు-జగిత్యాల జగిత్యాల సభలో ప్రధాని మోదీ అబద్దాలు మాట్లాడారని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి విమర్శలు గుప్పించారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. పసుపు సాగు పట్ల రైతులకు నమ్మకం లేదన్నారు. పసుపుకు కనీస మద్దతు ధర మోదీ ఇవ్వడం లేదని అన్నారు. పసుపు బోర్డు ఏర్పాటు డిమాండ్ ఎప్పటి నుంచో ఉందన్నారు. నిన్నటిదాకా అధికారంలో ఉన్నది మీరే కదా అని ప్రశ్నించారు. షుగర్ ఫ్యాక్టరీ అప్పుడే ఎందుకు ఓపెన్ చెయ్యలేదని ప్రశ్నించారు. ఐదేళ్లుగా ఏం చేశావ్ అరవింద్ అని నిలదీశారు. షుగర్ ఫ్యాక్టరీ మూతకు కారణం బీజేపీనే అని ఆరోపించారు. 'మీరే మూసి మీరే తెరుస్తా అంటారా. మోదీ వేషం రెండు సార్లు చూసినం' అని జీవన్ రెడ్డి వ్యాఖ్యలు చేశారు.



# కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూలగొట్టడం మీ తరం కాదు

**-బిఆర్ఎస్ గతంలో ఏం చేసిందో చూసుకోవాలి**
**-బిజెపి, బిఆర్ఎస్‌లపై మండిపడ్డ కాంగ్రెస్ ఎమ్మెల్యే**

హైదరాబాద్, : కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూలగొట్టడం ప్రధానమంత్రి నరేంద్రమోదీ తరం కాదని పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి అన్నారు. సోమవారం నాడు గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ... ప్రధాని మోదీ జగిత్యాల సభలో పార్లమెంట్ ఎన్నికల తర్వాత తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉండదని మాట్లాడడం దుర్మార్గమని అన్నారు. ప్రభుత్వాలను కూలగొట్టడమే లక్షంగా బీజేపీ పనిగట్టుకుందని మండిపడ్డారు. పార్టీలో చేరడానికి ప్రతిపక్ష ఎమ్మెల్యేలు ఎవరు ముందుకు వచ్చినా పార్టీలో చేర్చుకోవడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే దానం నాగేందర్ కాంగ్రెస్‌లో చేరితే గులాబీ నేతలు గగ్గోలు పెడుతున్నారని ధ్వజమెత్తారు. దయ్యాలు వేదాలు వల్లించినట్లు గులాబీ పార్టీ నేతల తీరు ఉందన్నారు. గతంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలను చేర్చుకుని మంత్రి పదవులు ఇచ్చిన చరిత్ర కేసీఆర్ పార్టీదని చెప్పారు. తమ ప్రభుత్వాన్ని కూల్చుతామని బీజేపీ, బీఆర్ఎస్ నేతలు కలలు కంటున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఐదేళ్లు ఎలా కొనసాగించాలో తమకు తెలుసునని చెప్పారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలను సీఎం రేవంత్‌రెడ్డి నెరవేరుస్తారని ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి తెలిపారు.



అయితే బీఆర్ఎస్ నేతల పై కాంగ్రెస్ పార్టీకి చెందిన పరిగి ఎమ్మెల్యే రాంమోహన్ రెడ్డి తీవ్ర విమర్శలు గుప్పించారు. పార్టీ ఫిరాయింపులపై బీఆర్ఎస్ తీరు దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని విమర్శించారు. పదేళ్ల పాటు విచ్చలవిడిగా ఫిరాయింపులను ప్రోత్సహించింది కేసీఆర్ కాదా..? అని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్, టీడీపీ, బీఎస్పీ చివరకు సీపీఐ ఎమ్మెల్యేలను ప్రలోభ పెట్టి బీఆర్ఎస్ పార్టీలో చేర్చుకోలేదా..? అని మండిపడ్డారు. తెలంగాణ పునర్ నిర్మాణం పేరుతో శాసనసభ్యులను చేర్చుకున్నది మీరు కాదా..? పదేళ్లలో ఇతర పార్టీల నుంచి మొత్తం 39 మంది ప్రతిపక్ష ఎమ్మెల్యేలను బీఆర్ఎస్ చేర్చుకుందని ఎమ్మెల్యే తెలిపారు. 2014లో 23 మంది ప్రతిపక్ష ఎమ్మెల్యేలను బీఆర్ఎస్ చేర్చుకుందని.. ఇందులో టీడీపీ నుంచి 12 మంది, కాంగ్రెస్ నుంచి ఐదుగురు, వైసీపీ నుంచి ముగ్గురు, బీఎస్పీ నుంచి ఇద్దరు, సీపీఐ నుంచి ఒకరిని చేర్చుకున్నారని ఎమ్మెల్యే రాంమోహన్ రెడ్డి తెలిపారు. 2018లో 16 మందిని చేర్చుకోలేదా..? అని ప్రశ్నించారు. కేటీఆర్, హరీష్ రావు ప్రతిపక్ష ఎమ్మెల్యేల ఇళ్ల చుట్టూ తిరిగి ప్రలోభపెట్టింది మరిచిపోయారా అని అన్నారు. టీడీపీ నుంచి బీఆర్ఎస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యే తలసానితో రాజీనామా చేయించకుండా మంత్రి వర్గంలోకి తీసుకోలేదా..? అని పేర్కొన్నారు. కాంగ్రెస్ లో గెలిచిన సబితా ఇంద్రారెడ్డిని మీ మంత్రివర్గంలోకి తీసుకోలేదా.. అప్పటి స్పీకర్లు మధుసూదనాచారి, పోచారం శ్రీనివాస్ రెడ్డి అనర్హత పిటిషన్ల పైన చర్యలు తీసుకున్నారా..?అని ప్రశ్నించారు. ప్రభుత్వాన్ని కూల్చడానికి బీఆర్ఎస్, బీజేపీ కుట్రలు చేశాయని ఆరోపించారు. ప్రమాణస్వీకారానికి ముంది కడియం శ్రీహరి ప్రభుత్వం కూలిపోతుందన్నారు.. త్వరలో కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతాడని కేటీఆర్ అనలేదా అని ప్రశ్నించారు.

# ఎన్నికల సంఘం కీలక నిర్ణయం

**-ఆరు రాష్ట్రాల్లో మోం సెక్రటరీల తొలగింపు**

తరంగాలు-న్యూఢిల్లీ,

లోక్ సభ ఎన్నికల సమీపిస్తున్న క్రమంలో ఎలక్షన్ కమిషన్ కీలక నిర్ణయం తీసుకుంది. ఆరు రాష్ట్రాలకు చెందిన హోంశాఖ సెక్రెటరీలను తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. గుజరాత్, ఉత్తర ప్రదేశ్, బీహార్, జార్ఖండ్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ వంటి ఆరు రాష్ట్రాల్లో హోంశాఖ కార్యదర్శిని తొలగిస్తూ భారత ఎన్నికల సంఘం ఉత్తర్వులు జారీ చేసింది. అదనంగా మిజోరాం, హిమాచల్ ప్రదేశ్ లోని సాధరాణ పరిపాలన విభాగం కార్యదర్శిని కూడా తొలగించారు. పశ్చిమ బెంగాల్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ)ని తొలగించేందుకు ఎన్నికల సంఘం చర్యలు చేపట్టింది. బృహన్ ముంబై మున్సిపల్ కమిషనర్ ఇక్బాల్ సింగ్ చాహల్ తో పాటు పలువురు అదనపు కమిషనర్లు, డిప్యూటీ కమిషనర్లను ఈసీఐ తొలగించింది. వీరితోపాటు మిజోరాం, హిమాచల్ ప్రదేశ్ లోని జీఏడీ కార్యదర్శులు, ముఖ్యమంత్రుల కార్యాలయాల్లో పనిచేస్తున్న సిబ్బందిని తొలగించినట్లు తెలుస్తోంది.



# వరంగల్ వాసి అనిల్ బోయినపల్లికి అరుదైన గౌరవం

## -2024 స్మాల్ బిజినెస్ పర్సన్ ఆఫ్ ది ఇయర్‌గా ఎంపిక

తరంగాలు-వరంగల్,



తెలంగాణకు చెందిన వరంగల్‌వాసికి అమెరికాలో ప్రతిష్ఠాత్మక అవార్డు లభించింది. యూఎస్‌లోని వర్జీనియాలో ఉంటున్న బోయినపల్లి అనిల్ ఇండియన్ అమెరికన్ విభాగంలో 2024 స్మాల్ బిజినెస్ పర్సన్ ఆఫ్ ది ఇయర్‌గా ఎంపికయ్యారు. యూఎస్ స్మాల్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ (ఎస్‌బీఏ) నేషనల్ స్మాల్ బిజినెస్ వీక్ (ఎన్ఎస్‌బీడబ్ల్యూ) అవార్డు-2024 గ్రహీతలను ఇటీవల ప్రకటించింది.
దేశ ఆర్థిక వ్యవస్థ వృద్ధికి పాటుపడిన ప్రముఖ వ్యాపారవేత్తలకు ఈ స్మాల్ బిజినెస్ పర్సన్ ఆఫ్ ది ఇయర్ అవార్డును ఇస్తారు. ఇందులో భాగంగా 'స్కై సొల్యూషన్స్' సంస్థ సహ వ్యవస్థాపకుడు, సీఈవోగా ఉన్న అనిల్ వర్జీనియా రాష్ట్రం నుంచి ఈ అవార్డు గెలుచుకున్నారు. వర్జీనియాకు చెందిన హెర్న్‌డాన్ కంపెనీతో కలిసి 2008లో స్కై సొల్యూషన్స్ సంస్థను ఆయన ఏర్పాటుచేశారు. ఇది వ్యాపార సంబంధమైన అంశాల్లో సాంకేతిక పరిష్కారాలను అందిస్తోంది. వరంగల్‌లోని కాకతీయ యూనివర్సిటీ నుంచి అనిల్ కంప్యూటర్ సైన్స్‌లో మాస్టర్స్ డిగ్రీ పూర్తి చేశారు. అనిల్ కొంతకాలం సీఎన్ఎస్ఐ సంస్థలో ఆర్కిటెక్ట్‌గా హెల్త్‌కేర్ పరిశ్రమలో సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ విధులు నిర్వర్తించారు. ఫెన్నీ మే, హారిస్ కార్పొరేషన్‌లో కూడా ఆయన పనిచేశారు. ఎన్ఎస్‌బీడబ్ల్యూ అవార్డుల ప్రదానోత్సవం ఏప్రిల్ 28, 29 తేదీల్లో వాషింగ్టన్ డీసీలోని వాల్డోర్ఫ్ ఆస్టోరియా హోటల్‌లో జరగనుంది. ఎస్‌బీఏ అడ్మినిస్ట్రేటర్, అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ క్యాబినెట్‌లో సభ్యుడైన ఇసాబెల్ కాసిల్లాస్ గుల్మాన్ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని అవార్డులను అందించనున్నారు. తనకు దక్కిన ఈ అవార్డుకు సంబంధించి అనిల్ స్పందిస్తూ భారత్‌లోని ఓ మారుమూల గ్రామం నుంచి వచ్చిన తనకు ఈ అవార్డు లభించడం ఆనందంగా ఉందన్నారు. అమెరికా వంటి దేశంలో ఇలాంటి ఘనత సాధించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈక్యామ్స్, ఈ-ఎంఐపీపీ, ఈ-ఎఫ్ఆర్ఎం, బ్లూబటన్ వంటి సాఫ్ట్‌వేర్ ఉత్పత్తులకు అనిల్ ప్రాతినిధ్యం వహిస్తున్నట్లు తెలిసింది

# జగన్ ఎన్నికల ప్రచారానికి రంగం సిద్ధం

-మేమంతా సిద్ధం పేరుతో బస్సు యాత్ర
-దాదాపు 21రోజులపాటు సాగనున్న పర్యటన

అధికార పార్టీ వైఎస్సార్‌సీపీ భారీ ఎన్నికల ప్రచారానికి సిద్ధం అవుతోంది. ఈ నెల 26 లేదంటే 27వ తేదీ నుంచి ఆ పార్టీ అధినేత, సీఎం వైఎస్ జగన్ ఎన్నికల ప్రచారంలోకి దిగబోతున్నారు. మేమంతా సిద్ధం పేరుతో దాదాపు 21రోజులపాటు బస్సు యాత్ర కొనసాగనుంది. ఒక పార్లమెంటరీ స్థానం పరిధిలోని అన్ని నియోజకవర్గాలు కవర్ అయ్యేలా కొనసాగనుందని తెలుస్తోంది. ఇడుపులపాయ నుంచి ఇచ్ఛాపురం దాకా నెలరోజులపాటు మేమంతా సిద్ధం బస్సు యాత్ర కొనసాగనుంది. 2024 అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ విడుదలతో ఏపీలో ఎన్నికల హడావిడి మొదలైంది. షెడ్యూల్ విడుదల అనంతరం దేశవ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చేసింది. పార్టీలన్నీ ఎన్నికల ప్రచారానికి సిద్ధమవుతున్నాయి. ఈ ఎన్నికల రేసులో అన్ని పార్టీల కంటే ముందే అభ్యర్థులను ప్రకటించి, సిద్ధం సభలతో వరుస బహిరంగ సభలు నిర్వహించి దూకుడు ప్రదర్శించాడు. ఇప్పుడు ప్రచారం విషయంలో కూడా జగన్ అదే దూకుడు ప్రదర్శిస్తున్నాడు. 'మేమంతా సిద్ధం' పేరుతో బస్సు యాత్ర ప్రారంభించేందుకు సిద్ధమయ్యాడు జగన్. ఈ నెల 27న ప్రారంభం కానున్న జగన్ బస్సు



యాత్ర ఇచ్ఛాపురం నుండి ఇడుపులపాయ వరకు సాగనుంది. ఈ యాత్ర జిల్లాల వారీగా పార్లమెంట్ నియోజకవర్గాల పరిధిలో ఈ యాత్ర జరగనుంది. ఈ మేరకు రీజనల్ కోఆర్డినేటర్లతో సమావేశ మైన జగన్ బస్సు యాత్ర షెడ్యూల్ ఫిక్స్ చేశాడు. ఎప్పుడూ లేని విధంగా ఈసారి పోలింగ్ తేదీకి 50రోజులకు పైగా గ్యాప్ ఉన్న నేపథ్యంలో జగన్ వీలైనన్ని ఎక్కువ రోజులు ప్రచారానికి కేటాయించాలని డిసైడ్ అయినట్లు తెలుస్తోంది. అసెంబ్లీ ఎన్నికల కోసం వైఎస్సార్‌సీపీ 175 మంది అభ్యర్థుల్ని ప్రకటించేసింది. మేనిఫెస్టో రూపకల్పన కూడా తుది దశకు చేరుకుంది. ఇక మిగిలిందల్లా.. ఎన్నికల ప్రచార శంఖారావం పూరించడం. అందుకోసం 'మేమంతా సిద్ధం' పేరుతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా బస్సు యాత్రను చేపట్టబోతున్నారు. మేమంతా సిద్ధం యాత్రలో భాగంగా.. ప్రతి రోజూ ఒక జిల్లాలో బస్సు యాత్ర కొనసాగనుంది. ఉదయం ఇంటరాక్షన్, మధ్యాహ్నం భారీ బహిరంగ సభ నిర్వహించనున్నారు. తద్వారా ఈ యాత్రలో ప్రజలతో మమేకం అవుతూ.. ప్రజల నుంచి సలహాలు సూచనలు తీసుకోనున్నారాయన. తొలి విడతలో బస్సు యాత్ర, ఆతర్వాత ఎన్నికల ప్రచార సభలు నిర్వహించనున్నారు. ఇప్పటికే రీజియన్ల వారీగా ఇప్పటికే సిద్ధం పేరుతో సభలు నిర్వహించిన సంగతి తెలిసిందే. ఇప్పుడు జిల్లాల వారీగా, పార్లమెంటు నియోజకవర్గాల్లో మేమంతా సిద్ధం పేరుతో బస్సు యాత్రలు నిర్వహించబోతుంది వైఎస్సార్‌సీపీ. బస్సు యాత్ర సందర్భంగా పూర్తి క్షేత్రస్థాయిలోకి వైఎస్ జగన్ వెళ్లనున్నారు. బస్సు యాత్రపై, సభలపై పూర్తి వివరాలు రేపు వెల్లడిస్తామని వైఎస్సార్‌సీపీ చెబుతోంది. ఇక.. ఎన్నికల కార్యాచరణ రూపొందించుకోవడానికి పార్టీ రీజనల్ కో ఆర్డినేటర్లతో ఇవాళ మధ్యాహ్నం ఆయన భేటీ కానున్నారు. జిల్లాలు.. నియోజకవర్గాల వారీగా సీఎం జగన్ ప్రచార పర్యటనలు ప్రధానాంశంగా ఈ భేటీ జరగనున్నట్లు పార్టీ శ్రేణులు చెబుతున్నాయి. ఏయే తేదీల్లో ఎక్కడెక్కడ పర్యటనలు కొనసాగాలి.. రూట్ మ్యాప్ ఎలా సాగాలి.. తదితర అంశాలపై ఈ కీలక సమావేశంలో చర్చించనున్నట్లు తెలుస్తోంది. అలాగే.. మూడు పార్టీల కూటమి బండారాల్ని ప్రజల ముందు ఉంచేలా కార్యచరణ రూపకల్పన, జిల్లాల వారీగా పరిస్థితులపె

# తమిళనాడు టూర్‌లో బాంబు బెదిరింపు

-ప్రధాని మోడీకి భద్రత కట్టుదిట్టం

తరంగాలు-కోయంబత్తూర్

దక్షిణాది రాష్ట్రాలే లక్ష్యంగా ప్రధాని మోడీ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. గత కొద్దిరోజులుగా కేరళ, ఏపీ, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల్లో మోడీ సుడిగాలి పర్యటనలు చేస్తున్నారు. ఎన్డీఏకి 400 సీట్లు ఇవ్వాలని మోడీ ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు. ఇదిలా ఉంటే సోమవారం తెలంగాణ, కర్ణాటక, తమిళనాడులో మోడీ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. తెలంగాణ, కర్ణాటకలో ఎన్నికల ప్రచారం ముగియగానే తమిళనాడు కోయంబత్తూర్‌లో మోడీ భారీ రోడ్ షో నిర్వహించారు. అయితే మోడీ రోడ్ షో నేపథ్యంలో బాంబు బెదిరింపులు వచ్చాయి. దీంతో పోలీసులు కోయంబత్తూర్‌లో భారీ భద్రత ఏర్పాటు చేశారు. వాస్తవానికి తొలుత మోడీ షోకు పోలీసులు అనుమతి నిరాకరించారు. అనంతరం మద్రాస్ హైకోర్టు అనుమతి ఇవ్వడంతో మోడీ భారీ ఎత్తున రోడ్ షో నిర్వహించారు. పెద్ద ఎత్తున ప్రజలు, కార్యకర్తలు తరలివచ్చారు. ప్రధాని నరేంద్ర మోడీ కోయంబత్తూరు పర్యటనకు కొన్ని గంటల ముందే బాంబు బెదిరింపులు వచ్చాయి. ఈ వార్తల నేపథ్యంలో భారీ భద్రత మధ్య కోయంబత్తూరులో రోడ్‌షో నిర్వహించారు. కోయంబత్తూరు విమానాశ్రయంలో కూడా ఐదు అంచెల భద్రతను అమలు చేశారు. సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ , సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ , కోయంబత్తూర్ సిటీ పోలీస్ మరియు అనేక ఇతర విభాగాల సిబ్బంది క్షుణ్ణంగా తనిఖీల తర్వాత మోడీ రోడ్ షో నిర్వహించారు. నగరంలోని మెట్టుపాళయం దగ్గర ప్రారంభమైన మోడీ రోడ్ షో.. ఆర్ఎస్ పురం దగ్గర ముగియనుంది. అనంతరం కన్యాకుమారిలో జరగనున్న సభలో మోడీ మాట్లాడనున్నారు. గత శనివారమే దేశ వ్యాప్తంగా సార్వత్రిక ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదలైంది. ఏడు విడతల్లో పోలింగ్ జరగనుంది. ఏప్రిల్ 19న పోలింగ్ ప్రారంభమై జూన్ 1న ముగియనుంది. జూన్ 4న ఫలితాలు విడుదలకానున్నాయి. ఇదిలా ఉంటే ఈసారి ప్రధాని మోడీ దక్షిణాది రాష్ట్రాలపై ఎక్కువ దృష్టి పెట్టినట్లుగా తెలుస్తోంది. మోడీ ఎక్కువ సార్లు ఈ ఐదు రాష్ట్రాల్లోనే ఎక్కువగా పర్యటిస్తున్నారు. సౌతిండియాలో బీజేపీకి మొదటి నుంచి బలం తక్కువగా ఉంటుంది. అందుకోసమే ఈసారి మోడీ దక్షిణాది రాష్ట్రాలపై దృష్టి పెట్టినట్లు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

# రోహిత్ కెప్టెన్సీ తొలగింపుపై హార్దిక్ పాండ్యా కీలక వ్యాఖ్యలు

ఐపీఎల్ 2024లో ముంబై ఇండియన్స్ జట్టు మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ తనకు మెంటార్‌గా వ్యవహరిస్తాడని ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా సోమవారం తెలిపాడు. ఐపీఎల్ 2024 ప్రారంభానికి ముందే రోహిత్‌ను కెప్టెన్సీ నుంచి తప్పించాలని ముంబై ఇండియన్స్ నిర్ణయించుకున్న సంగతి తెలిసిందే. అయితే, ఈ నిర్ణయంపై ముంబై ఇండియన్స్ ఫ్యాన్స్ సోషల్ మీడియాలో ఫైర్ అయ్యారు. రోహిత్ స్థానంలో గత రెండు ఐపీఎల్ సీజన్లలో గుజరాత్ టైటాన్స్ కెప్టెన్‌గా వ్యవహరించిన హార్దిక్ పాండ్యాను ఎంచున్నారు. అతను 2024లో ముంబై ఇండియన్స్ తరపున సారథిగా ఆడతాడు. ముంబైని ఐదుసార్లు ఛాంపియన్‌గా నిలిపిన రోహిత్ శర్మ స్థానంలో ఎంఐ కెప్టెన్‌గా నియమించడంపై పాండ్యా తొలిసారి స్పందించాడు. 2024కి ముందు జరిగిన విలేకరుల సమావేశంలో హార్దిక్ పాండ్యా మాట్లాడుతూ, 'ఇది భిన్నంగా ఏమీ ఉండదు. అతను (రోహిత్) నాకు సహాయం చేయడానికి ఎల్లప్పుడూ ముందుంటాడు. ముంబై జట్టు ఏది సాధించినా, అది అతని నాయకత్వంలో జరిగిందే. నేను అతని కంటే ఎక్కువే చేయాలి. అతని చేతులు ఎల్లప్పుడూ నా భుజాలపై ఉంటాయి' అంటూ చెప్పుకొచ్చాడు. రోహిత్‌ని కెప్టెన్సీ నుంచి తొలగించడంపై అభిమానుల ఆగ్రహం గురించి పాండ్యాను ప్రశ్నించారు. దీనికి సమాధానంగా 'మేం అభిమానులను గౌరవిస్తాం.




అయితే ఆటపైనా దృష్టి పెడతాం. ఈ రెండు మాకు ముఖ్యమైనవే' అని తెలిపాడు. అలాగే 'నేను నియంత్రించగల విషయాలపై దృష్టి సారిస్తాను. అభిమానులకు ప్రతి హక్కు ఉంది. వారి అభిప్రాయాన్ని నేను గౌరవిస్తాను' అంటూ ప్రకటించాడు. ఐపీఎల్‌తో పాండ్యా మళ్లీ టాప్ లెవల్ క్రికెట్‌లోకి రానున్నాడు. అక్టోబర్‌లో స్వదేశంలో జరిగిన వన్డే ప్రపంచకప్‌లో అతను చీలమండ గాయంతో మూడు నెలల పాటు మైదానానికి దూరంగా ఉండాల్సి వచ్చింది. తన ఫిట్‌నెస్ గురించి పాండ్యా మాట్లాడుతూ 'నా శరీరానికి ఎలాంటి ఇబ్బంది లేదు. నేను అన్ని మ్యాచ్‌లు ఆడాలని ప్లాన్ చేస్తున్నాను. సాంకేతికంగా, నేను మూడు నెలల పాటు అవుట్ అయ్యాను, ఇది ఒక విచిత్రమైన గాయం. నేను బంతిని ఆపడానికి ప్రయత్నించి గాయపడ్డాను' అంటూ చెప్పుకొచ్చాడు. విలేకరుల సమావేశంలో పాండ్యాతో పాటు కూర్చున్న ప్రధాన కోచ్ మార్క్ బౌచర్‌ను కూడా రోహిత్, అతని పాత్రను ముందుకు సాగడం గురించి ప్రశ్నలు అడిగారు. దీనిపై బౌచర్ మాట్లాడుతూ.. 'రోహిత్ అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడు. రోహిత్ తన భావాన్ని చాటుకుంటాడని మేం ఎదురుచూస్తున్నాం. ఇంగ్లండ్‌పై బ్యాటింగ్ చేయడం చూశాం. అతను అద్భుతంగా బ్యాటింగ్ చేస్తున్నాడు' అంటూ చెప్పుకొచ్చాడు.

# ఆర్‌సీబీ విజయాల్లో శ్రేయాంక పాటిల్ కీలక పాత్ర

మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్) రెండో సీజన్ ఛాంపియన్‌గా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) నిలిచింది స్మృతి మంధాన నాయకత్వంలోని ఆర్‌సీబీ.. ఆదివారం రాత్రి ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో 8 వికెట్ల తేడాతో గెలిచింది. ఈ విజయంతో ఆర్‌సీబీ కప్ కరువు తీర్చింది. గత 16 ఏళ్లగా పురుషుల జట్టుకు అందని ద్రాక్షలా ఊరిస్తున్న ట్రోఫీని ఎట్టకేలకు మహిళలు సాధించారు. ఆర్‌సీబీ ట్రోఫీని ముద్దాడడంలో ఆ జట్టు యువ స్పిన్నర్ శ్రేయాంక పాటిల్ కీలక పాత్ర పోషించింది. 21 ఏళ్ల శ్రేయాంక పాటిల్ డబ్ల్యూపీఎల్ 2024 ఫైనల్లో 4 వికెట్లు తీసింది. అంతకుముందు జరిగిన సెమీ ఫైనల్లో 2 వికెట్లు పడగొట్టింది. కాలి గాయంతో బాధపడుతూనే.. నాకౌట్ మ్యాచ్‌లలో అద్భుతమైన ప్రదర్శన చేసింది. ఈ సీజన్‌లో 8 మ్యాచ్‌లు




ఆడిన శ్రేయాంక.. 13 వికెట్లు పడగొట్టి పర్పుల్ క్యాప్‌ను కైవసం చేసుకుంది. అయితే టోర్నీ మొదటి నాలుగు మ్యాచ్‌ల్లో ఆమె విఫలమైంది. దాంతో రెండు మ్యాచ్‌లకు దూరమైంది. మళ్లీ జట్టులోకి వచ్చిన శ్రేయాంక.. రెచ్చిపోయింది. శ్రేయాంక పాటిల్ 2002లో బెంగళూరులో జన్మించింది. దేశీవాళీ క్రికెట్‌లో కర్ణాటక జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఆమె.. అద్భుతంగా రాణించింది. దేశవాళీ ప్రదర్శనతో శ్రేయాంక భారత జట్టులోకి వచ్చింది. గతేడాది డిసెంబర్‌లో ఆస్ట్రేలియాతో జరిగిన వన్డేతో అంతర్జాతీయ క్రికెట్‌లోకి అడుగుపెట్టింది. ఇప్పటివరకు భారత్ తరపున 2 వన్డేలు, 6 టీ20లు ఆడిన శ్రేయాంక.. 12 వికెట్లు పడగొట్టింది. ఇక డబ్ల్యూపీఎల్ 2023 వేలంలో శ్రేయాంకను రూ.10 లక్షల కనీస ధరకు కొనుగోలు చేసింది. ఐపీఎల్ డబ్ల్యూపీఎల్ 2023 వేలంలో శ్రేయాంకను రూ.10 లక్షల కనీస ధరకు ఆర్‌సీబీ కొనుగోలు చేసింది. 2024 సీజన్‌కు ముందు రిటైన్ చేసుకుంది.

# స్పోర్ట్స్

## చెన్నై సూపర్ కింగ్స్ కి పెరుగుతున్న సమస్యలు

-గాయపడ్డ ముస్తాఫిజుర్ రెహమాన్



ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2024 ప్రారంభం కాకముందే, లీగ్‌లో అత్యంత విజయవంతమైన జట్టు చెన్నై సూపర్ కింగ్స్ కి సమస్యలు పెరుగుతున్నాయి. జట్టుకు ఈ సమస్యలు ఆటగాళ్ల గాయాల కారణంగా వస్తుండడంతో.. సీఎస్‌కే యాజమాన్యం తలపట్టుకుంటోంది. ఇప్పటికే ఇద్దరు ఆటగాళ్లు గాయపడడంతో కొన్ని మ్యాచ్‌లకు దూరమయ్యారు. ఇక తాజాగా మూడవ ఆటగాడు సోమవారం గాయపడ్డాడు. బంగ్లాదేశ్ ఫాస్ట్ బౌలర్ ముస్తాఫిజుర్ రెహమాన్ గాయం చాలా తీవ్రంగా ఉంది. దీంతో అతన్ని స్ట్రెచర్ ఉపయోగించి మైదానం నుంచి బయటకు తీసుకొచ్చారు. చిట్టగాంగ్‌లో శ్రీలంకతో జరుగుతున్న మూడో వన్డే మ్యాచ్‌లో ముస్తాఫిజుర్ గాయపడ్డాడు. బంగ్లాదేశ్ బౌలింగ్ సమయంలో, ఇన్నింగ్స్ 42వ ఓవర్ బౌలింగ్ చేయడానికి వచ్చిన ముస్తాఫిజుర్ తీవ్రమైన తిమ్మిరితో బాధపడుతూ మైదానంలోనే కుప్పకూలిపోయాడు. దీంతో స్ట్రెచర్‌తో మైదానం నుంచి బయటకు తీసుకరావాల్సి వచ్చింది. ముస్తాఫిజుర్ వేసిన 9వ ఓవర్‌లో ఈ సంఘటన చోటు చేసుకుంది. మైదానం నుంచి నిష్క్రమించిన తర్వాత, అతను 48వ ఓవర్‌లో తిరిగి వచ్చాడు. కానీ, మొదటి బంతిని బౌలింగ్ చేసిన తర్వాత అతని ఓవర్ పూర్తి చేయలేకపోయాడు. అతని స్థానంలో సౌమ్య సర్కార్ ఓవర్ పూర్తి చేశాడు. ఈ ఫాస్ట్ బౌలర్ గాయపడకముందే 39 పరుగులిచ్చి రెండు వికెట్లు తీశాడు. తంజీమ్ హసన్ షకీబ్ స్థానంలో జట్టులోకి వచ్చిన ముస్తాఫిజుర్‌కు ఈ సిరీస్‌లో ఇదే తొలి మ్యాచ్. సోమవారం నాటి మ్యాచ్ తర్వాత చెన్నై శిబిరంలో చేరాలని భావించిన ముస్తాఫిజుర్ గాయంపై బంగ్లాదేశ్ క్రికెట్ ఇంకా ఎటువంటి అప్‌డేట్ విడుదల చేయలేదు. బౌలింగ్ చేస్తున్నప్పుడు అతను పదే పదే పొట్ట పట్టుకున్నాడు. మరి ఇలాంటి పరిస్థితుల్లో అతనికి ఎలాంటి గాయం తగిలిందో.. ఎప్పుడు పూర్తిగా ఫిట్ అవుతాడో చూడాలి. 2024 సీజన్‌కు ముందు, చెన్నై సూపర్ కింగ్స్ చాలా గాయాలను ఎదుర్కొంది. డెవాన్ కాన్వే, మతిషా పతిరనా కూడా చెన్నై తరపున ఆడటం కష్టంగా మారింది. గత సీజన్‌లో 16 మ్యాచ్‌ల్లో 672 పరుగులు చేసిన కాన్వాయ్.. ఆస్ట్రేలియాతో జరిగిన టీ20 సిరీస్‌లో బొటనవేలికి గాయం కావడంతో శస్త్రచికిత్స చేయించుకున్నాడు. ఈ న్యూజిలాండ్ ఓపెనింగ్ బ్యాట్స్‌మెన్ ప్రచారం మొదటి భాగంలో ఆడలేడని భావిస్తున్నారు.

ఎడిటర్ : గద్దం నాగరాజు RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...



# రామ్‌చరణ్ మూవీలో బిగ్‌బి

ఆర్‌ఆర్‌ఆర్ లాంటి గ్లోబల్ సక్సెస్ తరువాత వరుసగా అన్నీ క్రేజీ ప్రాజెక్టులను ఒకే చేస్తున్నాడు మెగా పవర్ స్టార్ రామ్ చరణ్. ప్రస్తుతం ఆయన తమిళ స్టార్ డైరెక్టర్ శంకర్‌తో గేమ్ ఛేంజర్ సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. పొలిటికల్ బ్యాక్డ్రాప్ లో కమర్షియల్ ఎంటర్‌టైనర్ గా వస్తున్న ఈ సినిమా బాలీవుడ్ బ్యూటీ కియారా అద్వానీ హీరోయిన్ గా నటిస్తున్నారు. ఈ సినిమా దీపావళి కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశం ఉంది. ఇక ఈ సినిమా తరువాత చరణ్ ఉప్పెన ఫేమ్ బుచ్చిబాబుతో ఓ సినిమా చేస్తున్నాడు. రూరల్ స్పోర్ట్స్ బ్యాక్డ్రాప్ లో వస్తున్న ఈ సినిమాలో శ్రీదేవి కూతురు జాన్వీ కపూర్ హీరోయిన్ గా నటిస్తున్నారు. భారీ బడ్జెట్ తో పాన్ ఇండియా లెవల్లో రానున్న ఈ సినిమాపై కూడా ప్రేక్షకుల్లో హైప్ నెక్స్ట్ లెవల్లో ఉంది. అందుకు తగ్గట్టుగానే స్టార్ కాస్ట్ ను తీసుకుంటున్నారు మేకర్స్. ఇప్పటికే ఈ సినిమాలో కన్నడ స్టార్ శివరాజ్ కుమార్ నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ విషయం ఆయనే స్వయంగా ఓ ఇంటర్వ్యూలో ప్రకటించారు. తాజాగా ఈ సినిమాలో మరో పాన్ ఇండియా స్టార్ కూడా యాడ్ కాబోతున్నాడట. ఆ స్టార్ మరెవరో కాదు బిగ్ బి అమితాబ్ బచ్చన్. అవును.. ఈ సినిమాలో మరో కీ రోల్ కోసం బాలీవుడ్ స్టార్ అమితాబ్ బచ్చన్ ను తీసుకోనున్నారట. ఇప్పటికే ఈ పాత్రకు సంబంధించి ఆయనతో చర్చలు కూడా ముగిశాయని, పాత్ర నచ్చడంతో అమితాబ్ కూడా వెంటనే ఒకే చెప్పేశాడని తెలుస్తోంది. ప్రస్తుతం ఈ న్యూస్ ఇండస్ట్రీ వర్గాల్లో హాట్ టాపిక్ గా మారింది. అమితాబ్ రాకతో ఖీఅ16 అంచనాలు మరింత పెరుగుతున్నాయి. ఆస్కార్ విజేత ఏఆర్ రహమాన్ సంగీతం అందించనున్న ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ మార్చ్ 22 నుండి మొదలుకానుంది అని సమాచారం. మరి భారీ స్టార్ కాస్ట్ తో వస్తున్న ఈ సినిమా ఎలాంటి విజయాన్ని అందుకోనుందో చూడాలి.



# మరోమారు విక్రమ్ దర్శకత్వంలో నితిన్

యూత్ స్టార్ నితిన్‌కు ప్రస్తుతం బ్యాడ్ టైం నడుస్తోంది. ఈ మధ్య ఆయన చేసిన సినిమాలేవీ ప్రేక్షకులను పెద్దగా ఆకట్టుకోలేదు. అప్పుడెప్పుడో భీష్మ సినిమాతో కెరీర్ లో బ్లాక్ బస్టర్ అనుకున్న నితిన్ ఇప్పటివరకు సరైన హిట్ కొట్టలేకపోయాడు. మధ్యలో వచ్చిన మ్యాస్ట్రో కాస్త పరవాలేదనిపించినా.. ఆతరువాత వచ్చిన మాచర్ల నియిజకవర్గం, ఎక్స్?ట్రా ఆర్డినరీ సినిమాలు డిజాస్టర్ గా నిలిచాయి. దాంతో తన తరువాతి సినిమాల విషయంలో కాస్త ఆచితూచి అడుగులు వేస్తున్నాడు నితిన్. ఈ నేపధ్యంలోనే తన నెక్స్ట్ సినిమా కోసం క్రేజీ కాంబోను సెట్ చేసుకున్నాడు నితిన్. ఈమధ్యే హనుమాన్ సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ అనుకున్న నిర్మాత నిరంజన్ రెడ్డి బ్యానర్ లో నెక్స్ట్ సినిమా చేయనున్నాడు. ఈ ప్రాజెక్టు కోసం తన ప్రియమైన దర్శకుడు విక్రమ్ కె కుమార్ ను సెలెక్ట్ చేసుకున్నాడట. గతంలో కూడా నితిన్ వరుస ప్లాప్స్ లో ఉన్నప్పుడు ఇష్క్ సినిమాతో మెమరబుల్ హిట్ అందించాడు దర్శకుడు విక్రమ్. ఇప్పుడు మరోసారి తన కెరీర్ ను సెట్ చేసే భాధ్యతను విక్రమ్ చేతిలో పెట్టాడు నితిన్. ఇక విక్రమ్ కె కుమార్ అంటే వినూత్న సినిమాలకు కేరాఫ్. అలా వచ్చినవే మనం, 24, రీసెంట్ గా దూత వంటి సినిమాలు. ఇపుడు మరోసారి నితిన్ సినిమా కోసం కూడా సరికొత్త కథను సిద్ధం చేశాడట విక్రమ్. దీనికి సంబందించిన కథా చర్చలు కూడా ఇప్పటికే పూర్తయ్యాయని, ఇప్పటివరకు కనిపించని సరికొత్త పాత్రలో నితిన్ కనిపించన్నాడని టాక్. ఈ సినిమాను నిర్మాత నిరంజన్ రెడ్డి కూడా చాలా ప్రత్యేకంగా తీసుకున్నారట. కాబట్టి.. హిట్ కాంబోలో వస్తున్న ఈ సినిమాతో నితిన్ తన కెరీర్ ను సెట్ చేసుకుంటాడా అనేది చూడాలి.



# అల్లు అర్జున్ పుట్టిన రోజు పుష్ప-2 అప్‌డేట్ వచ్ఏ ఛాన్స్

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా వస్తున్న లేటెస్ట్ మూవీ పుష్ప2. క్రియేటీవ్ డైరెక్టర్ సుకుమార్ తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమాపై దేశవ్యాప్తంగా భారీ అంచనాలు ఉన్నాయి. పుష్ప పార్ట్ 1 బిగ్గెస్ట్ హిట్ గా నిలిచిన కారణంగా.. పార్ట్ 2పై రోజురోజుకి హైప్ నెక్స్ట్ లెవల్ కు చేరుకుంటోంది.అందుకు తగ్గట్టుగానే మేకర్స్ కూడా ఎక్కడ రాజీపడకుండా ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. ప్రస్తుతం షెరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమా గురించి వినిపిస్తున్న చిన్న న్యూస్ అయినా క్షణాల్లో వైరల్ అవుతోంది. తాజాగా అలాంటి న్యూస్ ఒకటి అల్లు అర్జున్ ఫ్యాన్స్ ను ఖుషీ చేస్తోంది. చాలా కాలంగా పుష్ప 2 అప్డేట్స్ కోసం అల్లు అర్జున్ ఫ్యాన్స్ వెయిట్ చేస్తున్నారు. కానీ, ఎలాంటి అప్డేట్స్ రాకపోవడంతో చాలా డిజప్పాయింట్ అవుతున్నారు. అయితే తాజా సమాచారం ప్రకారం అల్లు అర్జున్ ఫ్యాన్స్ కోసం ఓ స్పెషల్ ట్రీట్ అరేంజ్ చేశారట పుష్ప2 మేకర్స్. అవును.. ఏప్రిల్ 8 అల్లు అర్జున్ పుట్టిన రోజు సందర్భంగా ఓ సాలిడ్ అప్డేట్ ఇవ్వాలని ప్లాన్ చేశారట. అయితే అది ఎలాంటి అప్డేట్ అనేది మాత్రం ఇంకా తెలియాల్సి ఉంది. సినిమా రిలీజ్ కు మరో నాలుగు నెలల టైం ఉంది కాబట్టి.. ఒక చిన్న టీజర్ లాంటిది రిలీజ్ చేసి సినిమాపై హైపు క్రియేట్ చేయాలని ఎ÷-లాన్ చేస్తున్నారని టాక్. త్వరలోనే అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉంది.

ఇక పుష్ప పార్ట్ 2 విషయానికి వస్తే.. ఈ సినిమాలో నేషనల్ క్రష్ రష్మిక మందన్నా హీరోయిన్ గా నటిస్తున్నారు. పాన్ ఇండియా లెవల్లో తెరకెక్కుతున్న ఈ సినిమాను మైత్రి మూవీ మేకర్స్ నిర్మిస్తుండగా.. రాక్ స్టార్ దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నాడు. మరి భారీ అంచనాల మధ్య ఆగస్టు 15న విడుదల కానున్న ఈ సినిమా ఎలాంటి వండర్స్ క్రియేట్ చేయనుందో చూడాలి.



# యువ గాయని హారికా నారాయణ్ వివాహం ప్రియుడు పృథ్వీనాథ్‌తో ఏడడుగుల బంధం

యువ గాయని హారికా నారాయణ్ వివాహం ఘనంగా జరిగింది. తన ప్రియుడు పృథ్వీనాథ్‌తో ఆమె ఏడడుగులు వేశారు. ఆదివారం సాయంత్రం జరిగిన ఈ పెళ్లి వేడుకలో సంగీత దర్శకులు కీరవాణి, మణిశర్మ, కోటితో పాటు తెలుగు చిత్ర పరిశ్రమకు చెందిన పలువురు తారలు సందడి చేశారు. నూతన వధూవరులను ఆశీర్వదించారు. దీనికి సంబంధించిన పలు ఫొటోలు ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారాయి. నూతన వధూవరులకు నెటిజన్లు శుభాకాంక్షలు చెబుతున్నారు. ప్రముఖ సంగీత విధ్వాంసుడు మంగళంపల్లి బాలమురళీకృష్ణ బంధువే హారికా నారాయణ్. మెకానికల్ ఇంజినీరింగ్ పూర్తి చేసి జర్మనీ వెళ్లాలని కలలు కన్న ఆమె అనుకోనివిధంగా సింగర్ అయ్యారు. తన గానంతో యువతను ఉర్రుతలూగించారు. 'ఆచార్య'లోని 'లాహే లాహే', 'సర్కారు వారి పాట' టైటిల్ ట్రాక్ ఆమెకు ఎంతో గుర్తింపు తెచ్చిపెట్టాయి. నిశ్చితార్థం అనంతరం పృథ్వీనాథ్‌ను పరిచయం చేస్తూ ఇటీవల ఆమె ఇన్‌స్టాలో పోస్ట్ పెట్టారు. 'అందమైన స్నేహం.. ప్రేమ.. ఏడేళ్ల ప్రయాణమిది. నీతో బంధాన్ని ముందుకు తీసుకువెళ్లేందుకు సిద్ధంగా ఉన్నా' అని ఆమె రాసుకొచ్చారు.

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**